RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 17 అక్టోబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:116

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో నరేంద్ర మోదీ




## ప్రధాని సంకల్పంతోనే 4వ బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్










మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాకిటి శ్రీహరి మీడియా సమావేశంలో వివరించారు.

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ రోజు జరిగిన క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు

1. ఈ వానాకాలంలో 1.48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది.

కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది.. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులుసేకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది.

వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.

వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది.

ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది.

కలెక్టర్లు, అదనపుకలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని.. ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

2. రాష్ట్రంలో కొత్తగా మూడు (3) అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటు కు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హుజూర్ నగర్, కొడంగల్, నిజామాబాద్ లో అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

3. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఉత్సవాల నిర్వహణ.. సంబంధిత ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం.

4. ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ నిబంధన ను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది.

5. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్ కు పది ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

6. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

7. నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కేబినెట్ తీర్మానం చేసింది.

8. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మెట్రో 2%ఎూ, 2దీ% విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై సుదీర్ఘంగా చర్చించింది.

మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

సీఎస్ ఛైర్మన్గా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఎంఏయూడీ కార్యదర్శి, లా సెక్రెటరీ, మెట్రో రైలు ఎండీ, అర్బన్ ట్రాన్స్పోర్ట్ అడ్వయిజర్ అధికారుల కమిటీలో సభ్యులుగా ఉంటారు.

అధికారుల కమిటీ తమ రిపోర్టును కేబినేట్ సబ్ కమిటీకి అందిస్తుంది. కేబినేట్ సబ్ కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది.

9. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతాం.

10. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది.

11. కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది.

12. మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది.

లోకల్ బాడీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ కి అనర్హులు నిబంధన తొలగింపు....క్యాబినెట్ నిర్ణయం

## ప్రధాని మోదీ ఓ నిజమైన కర్మయోగి



కర్నూలు, అక్టోబరు 16 సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రసంగించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధాని మోదీ ఓ నిజమైన కర్మయోగి అని వ్యాఖ్యానించారు. ఆయన కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కాదు రెండు మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశం చేస్తున్నారని గుర్తుచేసుకున్నారు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారన్నారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కు వచ్చాయి. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందన్నారు. జీవిత, ఆరోగ్య భీమా సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటం వల్ల ప్రజలు ఆదా చేసుకోగలుగుతారన్నారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసే ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని.. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని పవన్ ఆకాంక్షించారు. ఒక తరం కోసం ఆలోచించే నాయకుడు సీఎం చంద్రబాబు.. ప్రధాని మోదీని కర్మయోగి పదంతో పిలుస్తాం..ఏ ఫలితాలు ఆశించకుండా దేశ సేవే పరమావధిగా పనిచేస్తున్నారు.. ప్రధాని దేశాన్ని మాత్రమే కాదు, రెండు తరాలను నడుపుతున్నారన్నారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకువచ్చారు దేశ జెండా ఎంత పొగరుగా ఉంటుందో అలాగే దేశ పటాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారన్నారు. ప్రతి కుటుంబానికి పన్నుల భారాన్ని తగ్గించారని తెలిపారు.

## దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చింది మోదీ



కర్నూలు, అక్టోబరు 16 దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చింది మోదీనే..నమో అంటేనే విక్టరీ అని మంత్రి లోకేష్ అన్నారు. శ్రీశైలంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ సభలో మాట్లాడారు. మోదీ ఏ కార్యక్రమం చేపట్టినా విజయ వంతం అవుతుందనన్నారు. నమో అంటేనే విక్టరీ అని.. దేశాన్ని సూపర్ పవర్ గా మార్చారని పేర్కొన్నారు. మోదీ ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.భారత్‌ను తిరుగులేని శక్తిగా ప్రధాని మోదీ మారుస్తున్నారని పొగడ్తల వర్షం కురిపించారు బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి పుట్టిన నేల..కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు మన నమో అంటే విక్టరీ, ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే.. గుజరాత్ సీఎంగా దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తిచేసుకున్నారని గుర్తుచేశారు. 25 ఏళ్లుగా అధికారంలో ఉన్నా తొలి ఏడాది ఎలా కష్టపడ్డారో ఇప్పుడూ అలాగే కష్టపడుతున్నారని.. గుజరాత్‌ను శక్తిమంతమైన రాష్ట్రంగా మార్చారన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చారు మన నమో ..గతంలో ఉగ్రదాడులు జరిగితే ఐరాస లేదా ఇతర దేశాల సాయం కోరేవారని గుర్తు చేశారు. మన నమో రూటే వేరు, ఆయన కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగింది..అమెరికా పన్నులు పెంచితే పెద్ద దేశాలే వణికిపోయాయన్నారు. ఫ్లూటు జింక ముందు ఊదు.. సింహం ముందు కాదు అనేది నమో స్టైల్ అన్నారు. ప్రధాని గుండె ధైర్యం ఆత్మనిర్భర్ భారత్ అని.. నమోకు దేశ ప్రజలంటే నమ్మకం, మనకు నమో అంటే నమ్మకం అన్నారు. దసరా, దీపావళి కలిసి వచ్చినట్లుగా సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అన్నారు.

## ఎమ్మెల్యే ను పరామర్శించిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వారు వారి కుటుంబంలోని మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబాన్ని ధైర్యం ఇచ్చి,ఆరోగ్యం త్వరగా కోలుకున్నదని చెప్పారు,డాక్టర్ తో కూడా వారి ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడారు.

## ఈ నెల 18 న తెలంగాణ బీసీ జేఏసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు



బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం

రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది

రాహుల్ గాంధీ గారి ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు ఎనలేని కృషి చేస్తున్నారు.

బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

ప్రజాబలం

17 అక్టోబర్ 2025 శుక్రవారం

# వెండితెర వెలుగులే బెటర్.

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ ..., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరఫున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు. ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ “నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను” అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో నరేంద్ర మోదీ



కర్నూలు, అక్టోబరు 16 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గురువారం శ్రీశైలం పర్యటనకు విచ్చేశారు.భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం అధికారులు, వేద పండితులు, జిల్లా అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు.మొదటిగా స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసిన ప్రధాని మోదీ అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి సేవలో పాల్గొన్నారు.అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించిన తర్వాత ఆలయం బయట కాసేపు ధ్యానంలో గడిపారు.ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్ఛారణాల మధ్య మోదీకి, చంద్రబాబు నాయుడికి, పవన్ కళ్యాణ్‌కి ఆశీర్వచనం అందజేశారు.అమ్మవారి స్వామి వార్ల ప్రసాదాలను అలాగే చిత్రపటాన్ని మోదీకి ఆలయ అధికారులు అందించారు.మోదీకి గౌరవపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా శ్రీశైల ఆలయ కళా రూపాన్ని ప్రదానం చేశారు.ప్రధానమంత్రికి ఆలయ విశేషాలను అధికారులు తెలియచేశారు. సుమారు గంట సేపు ప్రధాని ఆలయంలో గడిపారు.శ్రీశైలంలోనే ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రాన్ని శ్రీశైలం పర్యటనలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంయుక్తంగా సందర్శించారకేంద్రంలోని గోడలపై ఉన్న శివాజీ జీవిత విశేషాలు తెలియజేసే చిత్రాలను ఆసక్తిగా మోదీ పరిశీలించారు.కేంద్రంలో ఉన్న అతి పెద్ద శివాజీ చిత్రానికి మోదీ నమస్కరించారు.దర్బార్ హాలు, ధ్యాన మందిరాల ప్రాముఖ్యతను అధికారులు మోదీకి వివరించారు.ధ్యాన మందిరంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి పూలను సమర్పించి నమస్కరించారు. కేంద్రం నిర్వహణ వివరాలను తెలుసుకొని నిర్వాహకులను అభినందించారు.నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను ‘ఎక్స్’ ఖాతాలో పంచుకున్నారు.

ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి.ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.

# ప్రధాని సంకల్పంతోనే 4వ బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

కర్నూలు, అక్టోబరు 16 కర్నూలులో సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ బచత్ ఉత్సవ్ బహిరంగ సభకు ప్రధాని మోదీతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. శక్తిపీఠం, జ్యోతిర్లింగం ఒకేచోట కొలువై ఉన్న దివ్యక్షేత్రం శ్రీశైలం, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన పౌరుషాల గడ్డ లో జీఎస్టీ బచత్ ఉత్సవ్ సభకు ప్రధాని హాజరు కావటం సంతోషంగా ఉందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోదీకి ఏపీ ప్రజల తరపున అభినందనలు తెలిపారు.ముఖ్యమంత్రిగా... ప్రధానిగా 25 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న ప్రధానికి ప్రత్యేక అభినందనలని.. సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తిగా ప్రధాని మోదీ ఓ విశిష్టమైన వ్యక్తి.. 21వ శతాబ్దపు నేతగా ప్రశంసించారు. ఎందరో ప్రధానమంత్రులతో కలిసి పని చేసినా మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. విరామం, విశ్రాంతి లేకుండా నిర్విరామంగా ప్రజాసేవలోనే ఉంటున్న అరుదైన వ్యక్తి మోద అన్నారు. ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి. ప్రగతిశీల దేశంగా 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచి సూపర్ పవర్ గా తయారవుతుందన్నారు.

11 ఏళ్లలో 4 కోట్ల కుటుంబాలకు పక్కా ఇళ్లు, 81 కోట్ల మందికి ఉచితంగా రేషన్, 144 వందే భారత్ రైళ్లు, 55 వేల కి.మీ మేర కొత్త హైవేలు, 86 ఎయిర్ పోర్టులు, 16 ఎయిమ్స్ ఆస్పత్రులు నిర్మించిన ఘనత ప్రధాని మోదీదేనని గుర్తుచేశారు. 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను తీసుకువచ్చిన రికార్డు కూడా ప్రధాని మోదీదే ఇది ఆల్ టైం రికార్డు అన్నారు. ప్రధాని సంకల్పంతోనే 11 ఏళ్ల క్రితం 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 4వ స్థానానికి వచ్చిందిని.. 2028 నాటికి 3వ, 2038కి 2వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుందని జోస్యం చెప్పారు. ఆర్థికంగా మనం బలం ఏంటో ఈ విజయాలు చెబితే...సైనికంగా మన బలం ఏంటో ఆపరేషన్ సింధూర్ చాటిందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో 99 శాతం వస్తువులు 5 శాతంలోపు వచ్చాయని.. మన అందరి భవిష్యత్తు కాపాడే నాయకుడు ప్రధాని మోదీ అని చద్రబాబు స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరూ లాభం పొందారని.. గుర్తు చేసుకున్నారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి.. ప్రధాని మోదీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో 99 శాతం వస్తువులు 5 శాతంలోపు వచ్చాయి. జీఎస్టీ సంస్కరణలతో బచత్ ఉత్సవ్.. భరోసా ఉత్సవ్‌గా మారింది. డబుల్ ఇంజిన్ సర్కారుతో రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్ వచ్చింది. సంక్షేమ పథకాలతో సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. స్వదేశీ మంత్రం.. మనకు బ్రహ్మాస్త్రం.. అన్నీ మన వద్దే ఉత్పత్తి చేస్తున్నాం.. గర్వ్‌సే కహో.. ఏ స్వదేశీ హై అన్న మోదీ నినాదాన్ని అందిపుచ్చుకుంటున్నామని ప్రకటించారు.

## హైదరాబాద్‌లో జరగనున్న సదర్ సమ్మేళనంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ ఆహ్వానించింది.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ని కలిసి ఆహ్వానాన్ని అందించారు. ఈ నెల 19 వ తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న సదర్ సమ్మేళన్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఇతర ప్రతినిధులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం...

ద్వాదశజ్యోతిర్లింగాలలో మొదటిది గుజరాత్ సోమనాథ్ ఆలయం ఉంది. అక్కడే నేను పుట్టాను.

రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిది ఇప్పుడు ఇక్కడికి వచ్చి ఆయన ఆశీర్వచనాలు తీసుకున్నాను.

ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించి ఆయనకు అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు.

ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు వినమ్రపూర్వక నమస్కారం.

ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు.

ఏపీలో విజన్ ఉన్న నేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు... కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది.

గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది.

ఢిల్లీ, అమరావతిలు రెండూ వేగంగా అభివృద్ధి దిశగా వెళ్తున్నాయి.

స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి భారత్ వికసిత్ భారత్ గా తయారవుతుంది.

21 వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది అవుతుంది.

విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశాం.

ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి.

ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది.

దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం.

ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం... తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి...

తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది.

చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం.

1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి.

ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది.

ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది.

కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేయగలదు.

రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులను కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది.

ఆపరేషన్ సింధూర్ లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం.

కర్నూలులో భారత్ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషదాయకం.

ఆపరేషన్ సింధూర్ లో డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది.

డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్ కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది.

పౌరులకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీఏ ప్రభుత్వ నినాదం.

ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం ప్రారంభమైంది.ప్రజల జీవితాలను సులభతరం చేయటమే సంకల్పం.

12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికీ పన్ను లేకుండా చేశాం.

వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం.

సరిగ్గా నవరాత్రి ముందు జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం.మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ పొదువు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం.

జీఎస్టీ సంస్కరణల వల్ల ఏపీ ప్రజలు రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషదాయకం.

కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టు.

స్థానిక తయారీ రంగాన్ని కూడా ప్రోత్సహించేలా ఈ సంకల్పం తీసుకోవాలి.

వికసిత్ ఆంధ్రప్రదేశ్ తోనే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుంది.

# శబరి నీకు నా ఆశీస్సులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.

**శబరి వల్లే నేను ఈ రోజు శ్రీశైలం వచ్చానన్న ప్రధాని మోడీ.**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని పొగర్తలతో ముంచిన ప్రధాని మోడీ.**

నందికొట్కూరు: అక్టోబర్16శ్రీశైలం పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఉదయం 10.15 గంటలకు నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయం కు చేరుకున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహమ్మద్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తదితరులు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన మంత్రికి మంత్రులు, ఎంపీ లను పరిచయం చేస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీ సీఎం పరిచయం చేస్తుండగా వెంటనే స్పందించిన ప్రధాని మోడీ శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. పార్లమెంట్ లో పలుమార్లు సార్ శ్రీశైలం రండి, శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలనీ పిలిచారని తెలిపారు. వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోడీ జీ మీరు ఎలా ఉన్నారు? అని యోగక్షేమలు అడిగారు.సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి అనగానే, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసుఆమె నన్ను చాలాసార్లు శ్రీశైలానికి రమ్మని ఆహ్వానించారు అని తెలిపారు. శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. శబరి మీకు నా ఆశీస్సులు అని ప్రధాన మంత్రి అనగానే అక్కడ ఉన్న మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యంకు గురైయ్యారు.

# పరకామణి పాపం ఎవరిది...

తిరుమల, అక్టోబరు 16 దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది. ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్నీ పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు. లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు. రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు. పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

# పరకాల లక్ష్యం ఏమిటీ

విజయవాడ, అక్టోబరు 16 ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇక రాజకీయాలకు దూరమయ్యారు. కేవలం అప్పడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తి చూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు.. ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు.గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలున్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

# దేవినాని అవినాష్ కు కలిసి రాని కాలమేనా

విజయవాడ, అక్టోబరు 16 వైసీపీకి చెందిన యువనేత దేవినేని అవినాష్ ఈసారి నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. ఒకప్పుడు విజయవాడ రాజకీయాలను ఒక ఊపు ఊపిన దేవినేని కుటుంబం ఇప్పుడు గెలుపు కోసం పరితపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవినేని నెహ్రూ విషయంలో అలా జరగలేదు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు అనుభవించారు. దమ్మున్న నేతగా జనంలో ముద్ర పడ్డారు. కానీ ఆయన తనయుడు దేవినేని అవినాష్ కు మాత్రం రాజకీయాలు కలిసి రావడం లేదనే అనిపిస్తుంది. ఆయన గత కొన్ని ఎన్నికల నుంచి పోటీ చేయడం ఓటమి పాలు కావడం సాధారణంగా మారింది. దేవినేని నెహ్రూ జీవించి ఉన్న సమయంలోనే 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 లో తన తండ్రి నెహ్రూతో కలసి దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. నాడు టిక్కెట్ దక్కకపోయినా రాష్ట్ర టీడీపీ యువత అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు నియమించారు. 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ దక్కింది. టీడీపీ నుంచి పోటీ చేసిన దేవినేని అవినాష్ నాటి ఎన్నికల్లో కొడాలి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత ఆయన అదే ఏడాది వైసీపీలో చేరారు. దేవినేని అవినాష్ ను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్ ఛార్జిగా వైసీపీ అధినేత జగన్ నియమించారు. ఆ రకంగా టిక్కెట్ దక్కుతుందని ఆయన భావించారు. పెనమలూరు నుంచి... 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరును ప్రకటించారు. కానీ ఆ ఎన్నికల్లో దేవినేని అవినాష్ తో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోయింది. దీంతో పాటు అనేక కేసులు దేవినేని అవినాష్ పై నమోదయ్యాయి. అదే సమయంలో తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని పార్టీ అధినేత జగన్ కు చెప్పినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి జగన్ పెనమలూరు విషయంలో దేవినేని అవినాష్ కోరికను తీరుస్తారా? లేదా? అన్నది చూడాలి.

# పవన్...

# స్వపక్షంలో విపక్షం

కాకినాడ, అక్టోబరు 16పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈ పేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ఫ్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే..జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు. ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ది ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాల భవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని అందరి దృష్టిని ఆకర్షించారు. పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో..ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు. సేనాని కామెంట్స్‌ను వైసీపీ అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందుకు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పుడు తన ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట. ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా..పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# వైసీపీకి ఏమైంది...

విజయవాడ, అక్టోబరు 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది. 2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయి తో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు. అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవే గౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ఆపై చంద్రబాబు జాతీయస్థాయిలో మంచి నాయకుడు. అందుకే ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్.

ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు. అందుకే ఆ పార్టీని దూరంగా పెడుతోంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. కానీ జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీతో మమేకం అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పొలిటికల్ గా చాలా డ్యామేజ్ చేస్తోంది. 2014లో బలమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ ఉంది. 2019లో ఏకపక్షంగా అధికారాన్ని సొంతం చేసుకుంది. 2024లో డిజాస్టర్ ఫలితాలను చవిచూసింది. అయినా సరే ఆ పార్టీ ఎందుకో ఇంకా బీజేపీ అంటూ జపం చేస్తోంది. అది ఎంత మాత్రం నష్టం తప్ప లాభం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

విశాఖపట్టణం, అక్టోబరు 16 ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది. ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది. మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట. రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది. ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

# కొండకు ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి..

## భారీగా ట్రాఫిక్ జామ్



గిద్దలూరు ప్రకాశం జిల్లా గిద్దలూరు టు నంద్యాల హైవే ఘాటు రోడ్డులో కర్నూలు నుండి విజయవాడకు టీజీ వెంకటేష్ ఫ్యాక్టరీ నుండి కెమికల్ లోడుతో లారీ విజయవాడ బయలుదేరి వస్తుండగా గిద్దలూరు ఘాట్ రోడ్డు నందు మలుపు వద్ద గురువారం తెల్లవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కొండకు ఢీకొట్టింది. ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ రోడ్డు కు అడ్డంగా నిలిచిపోయింది .

గిద్దలూరు టు నంద్యాల కు వాహనాలు పోవడానికి వీలు లేకుండా లారీ ఉండడంతో సుమారు ఒక కిలోమీటర్ మేరకు వాహనాలు నంద్యాల వైపు గిద్దలూరు వైపు నిలిచిపోయాయి.

# మిథున్ రెడ్డిని వెంటాడుతున్న సిట్

తిరుపతి, అక్టోబరు 16, ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టించింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ చేపడుతుంది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఒకవైపు విచారణ కొనసాగుతోంది. 29 మంది నిందితులకు గాను 12 మంది అరెస్టయ్యారు. అయితే లోతైన దర్యాప్తు చేస్తుండగా.. నిందితులు ఒక్కొక్కరికి బెయిల్ లభిస్తోంది. ఈ క్రమంలో బెయిల్ పై బయటకు వచ్చిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కార్యాలయాలతో పాటు నివాసాల్లో సిట్ తనిఖీలు చేపడుతుండడం విశేషం. మరోవైపు ఎంపీ మిథున్ రెడ్డి బిజెపిలో చేరతారని ప్రచారం సాగింది. ఈ క్రమంలో ఆయన ఐక్యరాజ్యసమితికి వెళ్లే పార్లమెంటరీ బృందంలో ఒక సభ్యుడిగా ఉండడం ప్రాధాన్యత సంతరించుకుంది. బిజెపిలో చేరుతారన్న అనుమానాలను మరింత బలపరిచింది.

అయితే ఈరోజు తిరుపతి తో పాటు హైదరాబాద్, బెంగళూరు నివాసాల్లోను సోదాలు జరుగుతున్నాయి.వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి. అప్పట్లో మద్యం లావాదేవీలు అన్ని మిథున్ రెడ్డి చూసేవారని టాక్ ఉంది. వైసీపీ హయాంలో ప్రతి శనివారం తాడేపల్లికి వచ్చి.. లిక్కర్ లెక్కలు చెప్పేవారని వైసీపీలోని ప్రచారం సాగుతోంది. ఈ విషయాన్ని వైసిపి నేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తుంటారు కూడా. అయితే మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు తో సమానంగా.. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కమీషన్ల రూపంలో ఎక్కువగా వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

అయితే ఇటీవల పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కోర్టులో బెయిల్ లభించింది. అయితే చంద్రబాబుతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒప్పందం చేసుకున్నారన్న అనుమానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వినిపించాయి. అందుకే చాలా రకాల కేసుల్లో పెద్దిరెడ్డికి మినహాయింపు లభించింది అన్న కామెంట్స్ ఉన్నాయి. పైగా ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తుడుచుపెట్టుకుపోయింది. అటువంటి సమయంలో పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులందరూ గెలిచారు. ఇలా గెలవడం వెనుక మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్న అనుమానాలు జగన్మోహన్ రెడ్డిలో బలంగా పెరిగాయి. ఆ కారణం చేతనే తాజాగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని దూరం పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా పెద్దిరెడ్డి కి చెందిన పి ఎల్ ఆర్ కంపెనీల ద్వారానే మద్యం కుంభకోణంలో లభించిన బ్లాక్ మనీని.. వైట్ గా మార్చారన్న అనుమానాలు ఉన్నాయి. ఆ అనుమానం తోనే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై కేసు నమోదు చేసింది ప్రత్యేక దర్యాప్తు బృందం. అయితే పిఎల్ఆర్ కంపెనీల ద్వారా జరిగిన లావాదేవీల విషయంలో సిట్ పట్టు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. అది తెలిసి జగన్మోహన్ రెడ్డి తన వరకు వస్తుందన్న అనుమానంతోనే పెద్దిరెడ్డి కుటుంబాన్ని సైడ్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. మొత్తానికైతే ఎంపీ మిథున్ రెడ్డి ని టార్గెట్ చేసుకొని సిట్ దర్యాప్తు చేస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మద్యం మలుపులు

కల్తీ మద్యం కేసులో అనేక ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధన్ రావు విడుదల చేసిన వీడియో పై వైసీపీ సోషల్ మీడియాలో అనేక ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జనార్ధన్ రావు చేత తప్పుడు స్టేట్ మెంట్ ఇప్పించారంటూ వైసీపీ నేతలు నేరుగానే విమర్శలు చేస్తున్నారు. కల్తీ మద్యం కేసును వైసీపీ మెడకు చుట్టాలన్న ప్రయత్నంలో చేసిన హడావిడిలో అసలు విషయాలను మర్చిపోయి వ్యవహరించారన్నది వైసీపీ నేతలు ఘాటుగానే విమర్శలు చేస్తున్నారు. జనార్ధన్ రావు వీడియోలో తనకు మాజీ మంత్రి జోగి రమేష్ చెబితేనే తాను కల్తీమద్యం ప్లాంట్ ను ములకలచెరువులో పెట్టానని అన్నారు. అప్పుడే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై బురద జల్లేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు. అయితే జనార్ధన్ రావు ఆఫ్రికాలో ఉన్న సమయంలో ఒక వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో కూడా కల్తీ మద్యం కేసులో టీడీపీ నేతలకు సంబంధం లేదని చెప్పి సంకేతాలిచ్చారని, ఆ తర్వాతనే జనార్ధన్ రావును విదేశాల నుంచి రావాలని చెప్పడంతో ఆయన వచ్చాడని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. నిజానికి జోగి రమేష్ కు అత్యంత సన్నిహిత మిత్రుడైతే జనార్ధన్ రావు విదేశాల నుంచి రాకూడదని, కానీ తానే వచ్చి .. అంతే కాకుండా తాను వస్తున్న సమాచారాన్ని కూడా ఎక్సైజ్ పోలీసులకు ఇచ్చి గన్నవరం ఎయిర్ పోర్టులో అరెస్ట్ కావడం వెనక పెద్ద కుట్ర జరిగిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావును పక్కనపెడితే అదే కేసులో ఉన్న జయచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు టీడీపీకి చెందిన వారేనని వైసీపీ నేతలు అంటున్నారు.

వైసీపీ నేతలు సీబీఐ విచారణ కోరటం వెనక కొన్నేళ్ల పాటు కేసు విచారణలో తాత్సారం చేయడానికేనని చంద్రబాబు ప్రకటించిన గంటల్లోనే జనార్ధన్ రావు వీడియో విడుదల కావడం కూడా తమకు అనుమానంగా ఉందని అంటున్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం పై తమకు నమ్మకంలేదంటున్న వైసీపీ నేతలు ఈ కేసులో నిజానిజాలు వెలుగులోకి రావాలంటే సీబీఐకి అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం విచారణ పారదర్శకంగానే సాగుతుందని ఇందులో ఎలాంటి వివక్ష ఉండదని, రాజకీయ కుట్ర బయటపడుతుందన్న కారణంతోనే వైసీపీ నేతలు ఇలా మాట్లాడుతున్నారని టీడీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. మొత్తం మీద ములకల చెరువు కల్తీ మద్యం కేసులో ఎప్పుడు ఏ రకమైన ట్విస్ట్ చోటు చేసుకుంటుందన్నది మాత్రం ఆసక్తికరంగానే మారింది.

# మల్లోజుల ఆయుధం ఎందుకు వదిలారు

ముంబై, అక్టోబరు 16, (న్యూస్ పల్స్) మావోయిస్టు విప్లవోద్యమ చరిత్రలో దాదాపుగా ఒక శకం ముగిసినట్టే. మావోయిస్టు దళంలో కీలక నాయకుడిగా పని చేసిన మల్లోజుల వేణుగోపాల్ రావు ఆయుధాన్ని పక్కన పెట్టారు. ఇన్ని రోజులపాటు అడవిలో అన్నగా వెలుగొంది న అతడు ఇకపై జనజీవన స్రవంతిలో కనిపించబోతున్నాడు. దశాబ్దాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్ గడ్, బీహార్ రాష్ట్రాలలోని అటవీ ప్రాంతాలలో తలదాచుకుని.. సమాంతర ప్రభుత్వాలు నిర్వహించిన అతడు.. ఇకపై సెలవంటూ ఆయుధాన్ని వదిలిపెట్టాడు. ఉద్యమం ఎక్కడుందో.. అక్కడే నీ కూడు ఉందని నినాదాలు చేసిన అతడు.. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయాడు.మల్లోజుల వేణుగోపాలరావు దాదాపు 40 సంవత్సరాలపాటు పోరాటం చేశాడు. దట్టమైన అడవులను కేంద్రంగా చేసుకొని ఉద్యమాలు చేశాడు. ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు. సాధారణ మావోయిస్టుగా దళంలోకి ప్రవేశించిన అతడు దినదిన ప్రవర్తమానంగా ఎదిగాడు. ఏకంగా కేంద్ర కమిటీ ని శాసించే స్థాయికి ఎదిగాడు. 1981లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన అతడు ఏటూరు నాగారం దళసభ్యుడిగా ఆయుధాన్ని చేత పట్టుకున్నాడు. పార్టీలో అంతకంతకు విరిగిపోయాడు. 1983లో డికేస్ జడ్పీ సభ్యుడిగా.. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా.. 2005లో పొలిటి బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాడు. గడచిన నాలుగు దశాబ్దల కాలంలో ఎన్నో హింసాత్మక ఘటనలలో పాలుపంచుకున్నాడు.. రాష్ట్ర పోలీసులకు, కేంద్ర దళాలకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు.ఇటీవల కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇందులో భాగంగా ఎంతోమంది మావోయిస్టులను అంతం చేసింది. దట్టమైన అడవులలో మావోయిస్టుల ఆనవాళ్లు లేకుండా చేస్తోంది. మావోయిస్టులకు పట్టు ఉన్న ప్రాంతాలలో కేంద్ర బలగాలు విస్తృతంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో వారికి ఆవాసం అనేది లేకుండా పోయింది. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఇటీవల హిడ్మా పేరుతో ఒక లేఖ విడుదలైంది. తుపాకులను వదిలిపెడతామని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నాడు. దీనిపై మావోయిస్టులలో భిన్న స్వరాలు వినిపించాయి. మావోయిస్టు సానుభూతిపరులు కూడా హిడ్మా లేఖను తప్పు పట్టారు. దీంతో మావోయిస్టులు తుపాకులను పక్కన పెట్టడం సాధ్యం కాదని అర్థమయిపోయింది. ఈ నేపథ్యంలోనే వేణుగోపాల్ రావు 60 మంది దళసభ్యులతో లొంగిపోతున్నట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. . మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వేణుగోపాలరావు తన 60 మంది దళ సభ్యులతో కలిసి లొంగి పోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్టు ప్రకటించారు. దీంతో మావోయిస్టు ఉద్యమానికి ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. ఈ క్రమంలోనే మావోయిస్టులు ఇకపై జనజీవన స్రవంతిలో కలుస్తారని తెలుస్తోంది. కేంద్రం కూడా మావోయిస్టులతో శాంతి చర్చల ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. అటు కేంద్ర బలగాలు ముప్పేట దాడి చేస్తున్న నేపథ్యంలో ఊపిరి ఆడని పరిస్థితి మావోయిస్టులకు ఏర్పడింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మావోయిస్టులు తుపాకులను పక్కన పెడుతున్నారు. వేణుగోపాలరావు జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత.. ప్రజా సమస్యల పరిష్కారానికి వేరే విధమైన ఉద్యమాలను చేపడతామని పేర్కొన్నారు. కాకపోతే అది శాంతియుత విధానంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంత్ అస్త్ర సన్యాసం

పాట్నా అక్టోబరు 16, (న్యూస్ పల్స్) ప్రశాంత్ కిశోర్.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన పేరే.. ముద్దుగా పీకేగా పిలుచుకునే ఇతను మాజీ ఎన్నికల స్ట్రాటజిస్టు. 2014లో కేంద్రంలో బీజేపీ గెలవడానికి, తెలంగాణలో బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ గెలవడానికి పనిచేశారు. 2019లో ఆంధ్రప్రదేశ్లో వైసీపీని గెలిపించారు. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల తరఫున పనిచేశారు. అయితే ఇప్పుడు బిహార్లో సొంత పార్టీ పెట్టారు. జన్సురాజ్ పార్టీ పేరుతో మూడేళ్ల క్రితమే పార్టీని ప్రారంభించారు. అయితే ఎన్నికల వ్యూహకర్త అయిన పీకే.. బిహార్లో ఇప్పుడు తన పార్టీ గెలుపును మాత్రం అంచనా వేయలేకపోతున్నారు. ఒంటరిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగిన పీకే.. తాను మాత్రం ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు.ప్రశాంత్ కిశోర్ రాఘోపూర్, కర్గాహర్ నియోజకవర్గాల్లో ఏదో ఒకస్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ ఆయా స్థానాల్లో చంచల్ సింగ్, రితేష్ రంజన్ పాండేను జన్ సురాజ్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతో ఆయన పోటీ చేయరని స్పష్టమైంది.దగ్గుబాటి, ప్రసారం వంటి ప్రముఖ ప్రభుత్వ విద్యార్థులు, కార్యకర్తల ఆధారంగా తిరువనంతపురంను బలపరిచేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నిస్తుండడం రాజకీయ వ్యూహం యొక్క కీలకమయిన అంశమని అభిప్రాయ వ్యతిరేకులు పేర్కొంటున్నారు. ఎన్డీయే కూటమి ఈ ఎన్నికల్లో ఘోరమైన ఓటమి భవిష్యత్తును ఎదుర్కోవాల్సి ఉందన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు. జన్ సురాజ్ పార్టీ ప్రధాన లక్ష్యం ఆరు రాష్ట్రాల్లో 150 స్థానాలకు పైగా సాధించడం. ఒక సీటు కూడా తగ్గితే విజయం లేనిట్టేనని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమూహాల ప్రతినిధిత్వానికి ప్రాధాన్యత కల్పించారు, అందులో అతి పిన్న వర్గాలు, మైనారిటీలు, యువత ప్రాముఖ్యత పొందాయి. ప్రశాంత్ కిశోర్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూనే నాయకత్వంలో వ్యూహాత్మక మార్గదర్శకుడిగా వ్యవహరిస్తామని తెలుస్తోంది. ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనకపోయినా, జన్ సురాజ్ పార్టీని బలపరచడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ స్థితిగతులు బిహార్ రాజకీయ వేదికపై జన సురాజ్ పార్టీకి కొత్త మైలురాయిగా నిలుస్తాయి.

# మహిళా కోచ్ లో మగాళ్ళను ఎలా అనుమతిస్తారు..?

## - రైలు ప్రయాణీకురాలిపై అత్యాచార ఘటన బాధాకరం
## - గుంటూరు-పెదకూరపాడు స్టేషన్ల మధ్య ఘటనపై స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



అమరావతి: రైళ్ళల్లో మహిళలకు కేటాయించిన కోచ్ లలో మగాళ్ళను ఎలా అనుతిస్తారని ఏపీ మహిళా కమిషన్ డాక్టర్ రాయపాటి శైలజ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంత్రగాచి స్పెషల్ రైలులో ప్రయాణిస్తున్న మహిళా ప్యాసింజర్ పై గుంటూరు, పెదకూరపాడు రైల్వే స్టేషన్ల మధ్య జరిగిన అత్యాచార ఘటనపై బుధవారం ఆమె స్పందించారు. ఘటన చాలా బాధాకరమన్నారు. ఈమేరకు ఘటన పూర్వాపరాలను గుంటూరు ఆర్పీఎఫ్ అధికారులతో మాట్లాడి చర్యలనిమిత్తం మహిళా కమిషన్ అధికారులను ఆమె ఆదేశించారు. దీంతో కార్యాలయ అధికారులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ తో ఫోన్ లో సంప్రదించగా.. ఓ మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి ప్రత్యేక ఎక్స్ప్రెస్ ట్రైన్లో చెర్లపల్లి దాకా ప్రయాణించడానికి ఎక్కగా.. ట్రైన్ గుంటూరు స్టేషన్లో ఆగిన సమయంలో, 40 సంవత్సరాల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మహిళా కోచ్లోకి ప్రవేశించాడని.. ఆగంతకుడు మహిళను కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందిందన్నారు. బాధితురాలి వద్దనున్న నగదు (రూ.5600) మరియు మొబైల్ ను దోచుకున్నట్లు ..పెదకూరపాడు స్టేషన్ దగ్గర రైలులోంచి దూకి పరారైనట్లు బాధితురాలు ఫిర్యాదిచ్చినట్లు చెప్పారు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, కేసును నడికుడి పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడానికి పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయని.. బాధితురాలు చెబుతున్న ప్రకారం గుంటూరు, పెదకూరపాడు రైల్వేస్టేషన్ ల మధ్య మొబైల్ ట్రాక్ లోకేషన్లు, సీసీ ఫుటేజీలు, ఇతర సాంకేతికత ద్వారా నిందితుడ్ని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు చెప్పారు.

డీఆర్ఎం, ఆర్పీఎఫ్ ఎస్పీలకు లేఖలు:

తక్షణమే ఈ కేసుపై వేగవంతమైన దర్యాప్తును ప్రారంభించి నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులను కోరారు. ఈమేరకు గుంటూరు రైల్వేస్టేషన్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం)కు, విజయవాడ రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్పీ), డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే సెక్యూరిటీ ఫోర్స్, గుంటూరు వారికి మహిళా కమిషన్ ద్వారా బుధవారం లేఖలు పంపారు. మహిళా ప్రయాణికుల భద్రతను నిర్ధారించే చర్యలు వేగవంతం చేయాలన్నారు. మహిళా కంపార్ట్మెంట్లో మహిళా కానిస్టేబుళ్లను డ్యూటీకి నియమించాలని, మహిళల కోచ్ లలో ప్రయాణించడానికి ప్రయత్నించకుండా పురుషులను నిరోధించడానికి ఆర్పీఎఫ్ క్రమం తప్పకుండా డ్రైవ్లను నిర్వహించాలని కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కోరారు. రైళ్లలో ప్రయాణీకులకు సంబంధించిన భద్రతా లోపాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఒంటరి మహిళా ప్రయాణీకుల భద్రతపై మరింత నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. సంత్రగాచి స్పెషల్ ఎక్స్ప్రెస్ లో జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు అనంతరం కమిషన్ కు నివేదిక పంపాలని లేఖలో ఆమె కోరారు.

# దుమ్ము రేపుతున్న కాంతారా

హైదరాబాద్, అక్టోబరు 16, ఈమధ్య కాలం లో భారీ అంచనాల మధ్య విడుదలై మొదటి ఆట నుండే తిరుగులేని పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమా ఏదైనా ఉందా అంటే అది 'కాంతారా : చాప్టర్ 1?. ఆ టాక్ కి తగ్గట్టే భారీ ఓపెనింగ్స్ అయితే వచ్చాయి కానీ, ఓపెనింగ్ వీకెండ్ తర్వాత వసూళ్లు దారుణంగా పడిపోయాయి అనేది వాస్తవం. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా పూర్తి స్థాయి లో బ్రేక్ ఈవెన్ మార్కుని దాటి సూపర్ హిట్ అవ్వాలంటే కచ్చితంగా 1200 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టాల్సిందే. అడ్వాన్స్ బేసిస్ మీద అంత వసూళ్లు రాకపోయినా,కనీసం 900 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను అయితే ఈ చిత్రం రాబట్టాలి. కానీ ఆ పరిస్థితులు ప్రస్తుతానికి అసలు కనిపించడం లేదు. ఇక తెలుగు వెర్షన్ లో అయితే ఈ చిత్రం డిజాస్టర్ ఫలితాన్ని సొంతం చేసుకుంది అనే చెప్పాలి.మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు వచ్చిన వసూళ్లను పరిశీలిస్తే, అన్ని భాషలకు కలుపుకొని 645 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ప్రాంతాల వారీగా వచ్చిన వసూళ్లను ఒకసారి పరిశీలిస్తే కర్ణాటక ప్రాంతం నుండి 175 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, తెలుగు రాష్ట్రాల నుండి 94 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఆ తర్వాత తమిళనాడు నుండి 50 కోట్ల రూపాయిలు, కేరళ నుండి 45 కోట్ల రూపాయిలు, హిందీ + రెస్ట్ ఆఫ్ ఇండియా నుండి 180 కోట్లు, ఓవర్సీస్ మార్కెట్ నుండి 100 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. మొత్తం మీద షేర్ ని లెక్కగడితే 316 కోట్ల రూపాయిలు వచ్చిందట.తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాని 91 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసారట . ఇప్పటి వరకు ఈ చిత్రానికి 60 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు మాత్రమే వచ్చింది. బ్రేక్ ఈవెన్ మార్కుని దాటాలంటే 31 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లను రాబట్టాలి. తెలుగు రాష్ట్రాల నుండి 13 వ రోజున ఈ చిత్రానికి వచ్చిన వసూళ్లు 60 లక్షల రూపాయిల షేర్ మాత్రమే. ఇంత తక్కువ షేర్స్ వస్తే బ్రేక్ ఈవెన్ మార్కుని అందుకోవడానికి ఎన్నేళ్లు పడుతుంది?, కాబట్టి కమర్షియల్ గా ఈ సినిమా అన్ని భాషల్లోనూ డిజాస్టర్ ఫ్లాప్ అనే చెప్పాలి. ఇక దీపావళి కి అన్ని భాషల్లోను సినిమాలు ఉన్నాయి. ఒక్క టాలీవుడ్ నుండే నాలుగు సినిమాలు వస్తాయి. కాబట్టి కాంతారా థియేటర్స్ భారీగా తగ్గిపోతాయి. కాబట్టి ఇక తెలుగు రాష్ట్రాల నుండి రెండు మూడు కోట్ల రూపాయిల షేర్ కి మించి ఊహించలేం. కాబట్టి కమర్షియల్ గా ఒక పెద్ద ఫెయిల్యూర్ అని చెప్పొచ్చు.

# పాకిస్తాన్ కు ఓ వైపు.. అమెరికా..మరో వైపు చైనా

హైదరాబాద్, అక్టోబరు 16,యుద్ధం జరిగిన ప్రతీసారి భారత్ చేతిలో చావుదెబ్బతింటోంది మన దాయాది దేశం. యుద్ధంలోనే కాదు క్రికెట్లోనూ అదే పరిస్థితి. వాపును చూపుకుని బలుపుగా భావిస్తూ భారత్తో కయ్యానికి కాలుదువ్వుతుంది.. దెబ్బ కొట్టగానే కాళ్ల బేరానికి వస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఎయిర్ బేస్లకు ప్యాచ్ వర్క్ చేసుకుంటున్న పాకిస్తాన్కు ట్రంప్ అండగా నిలిచారు. మొన్నటి వరకు చైనా అండ చూసుకుని ఎగిరెగిరి పడిన పాకిస్తాన్.. ఇప్పుడు అమెరికా అండతో భారత్పై రివేంజ్ తీసుకోవాలని భావిస్తోంది.పాకిస్తాన్ ఇప్పటివరకు చైనా మద్దతుతో నిలబడింది. అయితే 2025లో, పాక్ కొత్త వ్యూహంగా అమెరికా చేతితో డీల్ చేసేందుకు యత్నిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీన్ని సుదీర్ఘ కాలంగా మాదిరిగా భావించి, అమెరికా కూడా పాకిస్థాన్ వ్యూహాల్లో మరింత పలకరించటం కనిపిస్తోంది. అయితే, అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ మామూలోడు కాదని, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తి కాబట్టి, పాక్ మరోసారి తప్పుకోకపోతుందని భావిస్తున్నారు.పాక్ చైనాతో కూడిన ఒప్పందాలు, ఆర్థిక సహకారాలు పెద్ద మొత్తంలో ఉన్నా, పాకిస్తాన్ అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటుంది. పెరిగిన అప్పులు, రాజకీయ అస్థిరతలు తలనొప్పులుగా మారాయి. అందువల్ల, పాక్ అల్టర్నేటివ్ మద్దతుల కోసం అమెరికాను కోరుతోంది. అయితే, అమెరికా?పాక్ డీల్ లో అమెరికా దృష్టి మరింత కఠినపడి, పాక్ ప్రవర్తనపై కట్టుదిట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయి, అంటే పాక్ ఈసారి మరల పొరపాటు చేయటం దీర్ఘకాలంలో దుష్పరిణామాలు కలుగజేయవచ్చు.పాకిస్తాన్ వ్యూహాలు భారత భద్రతా విశ్లేషకులకు పెద్ద సవాలు. ప్రస్తుతం, పాక్?చైనా సంబంధాల మధ్య తాత్కాలిక మార్పులు వస్తున్నప్పటికీ, ఇండియా కీలక కారణంగా మిగిలి ఉంటుందని అంచనా. భారతం తన భద్రతా పథకాలను మరింత గట్టి చేస్తూ, అంతర్జాతీయ మైదానంలో కొత్త చట్టాలు, దృఢత చూపించాల్సి ఉంటుంది. ట్రంప్ మాదిరి కట్టుదిట్ట నేత నేతృత్వం కారణంగా, అమెరికా?భారత్?ఇతర మైత్రి సంబంధాలు పాకిస్తాన్ వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలకం అవుతాయి.పాక్?భారత్ మధ్య భవిష్యత్ గణనీయమైన మార్పులు చూస్తామని సూచిస్తున్నారు. పాక్ ఇప్పుడు అమెరికా చేతితో ప్రయోగాలు చేస్తుండగా, భారత్ దీన్ని గమనించి సహజ ప్రతిస్పందన చర్యలను పలు మెలకువలతో చేర్పించాల్సి వస్తుంది.

## సచివాలయంలో నీటి కొరత

హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణ సచివాలయంలోనే మంచి నీటి కొరత ఏర్పడింది. తాగునీటి సరఫరా చేయాల్సిన కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో ఎండాకాలం రాకముందే కొన్ని డిపార్ట్ మెంట్స్ లో తాగునీటి సమస్య ఏర్పడింది. ఆయా విభాగాల్లో ఉద్యోగులు సొంతంగా వాటర్ బాటిల్స్ క్యారీ చేస్తున్నారు. భోజన సమయం, టీ టైమ్ లో కూడా మంచి నీళ్లు లేకపోవడంతో కొంతమంది ఉద్యోగులు క్యాంటీన్ లో వాటర్ బాటిల్స్ కొంటున్నారు.సచివాలయంలో వాటర్ సరఫరా చేసే కాంట్రాక్టర్లకు తాగునీటి బిల్లులను సైతం చెల్లించలేని స్థితికి ప్రభుత్వం దిగజారింది అనే విమర్శలు వస్తున్నాయి. నెల నెల బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ మూడు రోజులుగా నీటి సరఫరాను నిలిపివేశారు. వివిధ శాఖలకు సంబంధించి దాదాపు 20 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. బిల్లుల కోసం కాంట్రాక్టర్ ఎన్నిసార్లు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించినా ప్రయోజనం లేకపోవడంతో చివరికి నీటి సరఫరా నిలిపివేశారు.తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నస సిబ్బంది చివరకు ఇంటి నుంచి బాటిల్ తెచ్చుకుంటున్నారు. ఆయా శాఖల నుంచి డబ్బులు రావడం లేదని, వ్యక్తిగతంగా కొనుగోలు చేసుకోవాలని చెప్పినట్లు తెలుస్తోంది. ప్రతి నెల 300 ఇస్తే తాగునీరు సరఫరా చేస్తామని చెప్పడంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయంలో తాగునీటి కష్టాలు ఎండా కాలం కాకముందే ఇలా ఉండటంతో వేసవి కాలంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

## గన్నవరంలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర జాతీయ రహదారిపై లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామానికి చెందిన గరికపాటి సుబ్బారావు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ గా గుర్తించారు. రైతు బజార్ లో కూరగాయలు కొనుక్కొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న సుబ్బారావు ను లారీ ఢీకొంది. సుబ్బారావు ఘటన స్థలంలోనే మృతి చెందాడు. లారీ డ్రైవర్ పరారీ అయ్యాడు. గన్నవరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అక్షరమే ఆయుధంగా నిజాం నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్

## -నేడు ఆయన జయంతి



అక్షరాన్ని అగ్నికణంలా మార్చి రజాకార్ల రాక్షసత్వంపై ఓ కలం వీరుడు కదమ్ తాల్ చేశాడు.. నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించాడు..ఆయనే షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పు రవ్వ షోయబుల్లా ఖాన్ . 1948 అగస్ట్ 22న కాసీం రజ్వీ గుండాలు షోయబుల్లాఖాన్ ను అంతం చేశాయి. ఈ రోజు ఖాన్ జయంతి సందర్భంగా ఆయన వీరోచిత పోరాటాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందుదాం.నిరంకుశత్వానిదే నిర్బంధమయితే అక్షరమే ఆయుధమవుతుంది. కత్తుల కోలాటంపై కలం కన్నెర్ర చేస్తుంది. ఆ కలానికి షహీద్ షోయబుల్లాఖాన్ ఖలేజా తోడయితే పెత్తనాన్ని ధిక్కరించే స్వేఛ్ఛాగీతం పురుడు పోసుకుంటుంది. పీడనను ఎదురించే పిడికిళ్లు బిగుసుకుంటాయి.ఒక్క సిరాచుక్కతో లక్షమెదళ్లలో తిరుగుబాటు బీజాలు మొలకెత్తుతాయి. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేదులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేస్తుండడంతో హైదరాబాద్ కు బదిలీ అయ్యింది. తల్లి లాయహున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది.ఉస్మానియా యూనివర్సిటీలో షోయబుల్లా ఖాన్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు.తెలంగాణ అగ్నిగోళంలా మండుతోన్న కాలమది. దొరల దోపిడీ సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. రజాకార్ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ లో రగల్ జెండా రెపరెపలాడుతున్న రోజులవి. సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ బయటకొచ్చాడు. తాను చదివిన చదువుకు కోరుకుంటే ఏ ఉద్యోగమైనా కాళ్ల దగ్గరకే వచ్చేది. నిర్బంధాన్ని ప్రశ్నించే ధైర్యం నరనరాన పాకుతుంటే.. తలదించుకుని ఉద్యోగం చేయాలా? అందుకే అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వంపైనే సమరం చేయాలనుకున్నాడు ఖాన్. జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు..ఉర్దూ అధికార భాషగా ఉన్న ఆ కాలంలో పత్రికలన్నీ నిజాంకు అనుకూలంగా ఉండేవి, ఏవో ఒకటి రెండు పత్రికలు తప్ప. షోయబుల్లాఖాన్ అలాంటి పత్రికనే ఎంచుకున్నాడు. తేచ్ అక్బార్ లో చేరాడు. రజాకార్లు, భూస్వాముల ఆగడాలపై ప్రతీరోజూ అక్షరాలను ఎక్కుపెట్టాడు. ప్రశ్నించే ధైర్యాన్ని ప్రజలకు అందించాడు..అందుకే తేజ్ అక్బార్ ను నిజాం ప్రభుత్వం నిషేధించింది. కణకణమండుతోన్న నిప్పుకణిల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు అవకాశం ఇవ్వడానికి రయ్యత్ ముందుకొచ్చింది. అక్కడ షోయబుల్లాఖాన్ ఆవేశానికి అక్షరాలు కట్టలు తెంచుకున్నాయి. ఆ కలంపోటు నిజాంను ఉక్కిరిబిక్కిరిచేసింది. దీంతో దాన్ని బంద్ చేయించాడు..నిజాం దౌర్జన్యాన్ని ఎదురించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదనుకున్నాడు షోయబుల్లాఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. అందులో షోయబుల్లా పెన్ను గన్నయింది. బుల్లెట్లలా అక్షరాలు నిజాం గుండెల్లోకి దూసుకెళ్లాయి. ఆయన రాతలు రజాకార్లకు వాతలు పెట్టాయి. వెన్నులో వణుకుపుట్టడంతో కాసీం రజ్వీ నుంచి బెదిరింపు లేఖ వచ్చింది. అయినా షోయబుల్లాఖాన్ అక్షరాలు తడబడలేదు.మరిన్ని అన్యాయాలను ఎండగట్టాడు. ఎర్రకోటపై నిజాం జెండా ఎగరవేస్తానన్న రజ్వీ ప్రకటనతో షోయబుల్లాఖాన్ రక్తం కుతకుతలాడింది. రజ్వీ దురహంకారాన్ని ఇమ్రోజ్ లో తీవ్రంగా వ్యతిరేకించాడు. నిజాంను వ్యతిరేకిస్తూ వార్తలు రాస్తే చేతులు నరికేస్తామని, పత్రికను సర్వనాశనం చేస్తామని రజ్వీ బహిరంగంగానే బెదిరించాడు..అయినా షోయబుల్లా ఖాన్ తగ్గలేదు. సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించాలన్న విషయమన్నాడు.1948 అగష్టు 22.. కాచిగూడలోని ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధరాత్రి ఇంటికి బయలుదేరాడు షోయబుల్లా. బావమరిది ఇస్మాయిల్ ఖాన్ కూడా ఉన్నాడు పక్కనే. ఇంతలో.. ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు..ఒక్కసారిగా పదిమంది దుండగులు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు. తన రాతలతో రజ్వీ గుండెకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు. భయమంటే తెలియని ఆ గుండెపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకోబోయిన ఇస్మాయిల్ నూ వదల్లేదు. అయితే తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు. నెత్తిటి మడుగులో ఉన్న షోయబుల్లాను ఉస్మానియాకు తరలించారు. రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లా..ఇమ్రోజను కొనసాగించమన్నాడు. ధర్మానిదే గెలుపని కన్నుమూశాడు..హైదరాబాద్.. భారత్ లో విలీనం కావాలన్నది షోయబుల్లాఖాన్ కల. దాని కోసం నడిరోడ్డు మీదనే ప్రాణాలను బలిపెట్టాడు. కానీ అలాంటి త్యాగమూర్తికి తగినంత గౌరవం దక్కలేదు. తెలంగాణ నిప్పురవ్వ కు ట్యాంక్ బండ్ పై గజం జాగా దక్కలేదు. తర్వాతి తరాలు తెలుసుకోవడానికి షోయబుల్లాఖాన్ చరిత్ర పాఠ్యాంశాల్లో లేదు. పోరుగడ్డ విముక్తి కోసం ఆఖరిశ్వాస వరకు పోరాడిన షోయబుల్లాఖాన్ చరిత్ర చీకట్లో కలిసింది..దేహంతో మొదలయ్యే జీవన ప్రస్థానం దేహంతోనే అంతమవుతుంది. కాని ఓ వీరుని రక్తపు చుక్క వేల వీరులకు జన్మనిస్తుంది. ప్రాణం తీయవచ్చు. కాని ఆశయాన్ని చంపలేరు. అందుకే అక్షరమే ఆయుధంగా నిరంకుశత్వంపై పోరాడిన కలం వీరుడు షోయబుల్లాఖాన్ వారసత్వాన్ని తెలంగాణ జర్నలిస్టులు కొనసాగిస్తున్నారు.

# 18న గ్రూప్ 2 నియామక పత్రాలు

హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణ గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలు సెప్టెంబర్ 28న విడుదలైన సంగతి తెలిసిందే. మొత్తం 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపిక జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మిగిలిన ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదని, విత్ హెల్డ్‌లో పెట్టినట్లు వెల్లడించింది. మొత్తం 16 శాఖల్లో 18 రకాల పోస్టులకు సంబంధించి టీజీపీఎస్సీ గ్రూప్ 2 తుది ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇక గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తుంది.. తాజా ప్రకటన మేరకు గ్రూపు 2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు అక్టోబరు 18వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రాలు అందించనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం సచివాలయంలో సమీక్ష జరిపారు. ఈ నియామకాల్లో సాధారణ పరిపాలన, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, వాణిజ్య పన్నుల శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నారు. అందువల్ల ఆయా శాఖల కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులతోపాటు వారి కుటుంబసభ్యులు కూడా ఈ కార్యక్రమానికి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.కాగా టీజీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను 2022లో విడుదల చేయగా, 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో జరగడంతో ఓఎంఆర్ పత్రాల్లో లోపాలు, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో దాదాపు 13,315 మందిని కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగిలిన 2,36,649 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్ లిస్ట్ (మార్కులతో సహా)ను మార్చి 11న విడుదల చేసింది. గత నెలలో తుది జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ లిస్టులోని వారందరికీ మరో 3 రోజుల్లో నియామక పత్రాలు అందించనున్నారు.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకానున్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది.ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నందున ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి. సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది.గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే పరీక్షలు మొదలైతే విద్యార్థులకు ఇతర నీట్, జేఈఈ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది.ఇదిలా ఉంటే మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు పెంచాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.520, ప్రాక్టికల్స్ ఉండే పరీక్షలకు ఎంపీసీ, బైపీసీ, జువాలజీ గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులకు మొత్తం రూ.750 వరకు పరీక్ష ఫీజు కింద చెల్లిస్తున్నారు. ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను రేవంత్ సర్కార్ ఆమోదిస్తే ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.600, ప్రాక్టికల్స్ ఉన్న పరీక్షలకు రూ.875 వరకు ఫీజు పెరిగే అవకాశం ఉంది.

# అటు అక్క, ఇటు తమ్ముడు..

## ఓటర్లు ఆ గట్టునుంటారా ఈ గట్టునుంటారా

హైదరాబాద్, అక్టోబరు 16 అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తుండగా.. వారిద్దరికి మద్దతుగా ఆ అక్కా తమ్ముడు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. వాళ్లే ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, దివంగత నేత పీ జనార్ధన్‌రెడ్డి కూతురు విజయారెడ్డి, తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి.ప్రస్తుతం విజయారెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో విష్ణువర్ధన్ రెడ్డి కొనసాగుతున్నారు. దీంతో ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అక్క కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తుండగా.. తమ్ముడేమో కాంగ్రెస్జెండాను ఎగరనీయనంటూ ప్రతిన పూనుతున్నారు. ఇలా వీళ్లిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అటు విజయారెడ్డి, ఇటు విష్ణువర్ధన్రెడ్డి ఇద్దరు పీజేఆర్ వారసులు. గతంలో ఇద్దరు కాంగ్రెస్‌లో పనిచేశారు. జూబ్లీహిల్స్ నుంచి విష్ణువర్ధన్‌రెడ్డి, ఖైరతాబాద్‌లో విజయారెడ్డి పాలిటిక్స్ చేసుకుంటూ వచ్చారు. ఆ తర్వాత విజయారెడ్డి బీఆర్ఎస్‌లో చేరి కార్పొరేటర్‌గా కూడా ఎన్నికయ్యారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు విజయారెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లగా..విష్ణువర్ధన్‌రెడ్డి కారెక్కేశారు. అయితే పీజేఆర్ గతంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా పనిచేశారు.అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు.

ఈ ఈక్వేషన్‌లో అటు కాంగ్రెస్ విజయారెడ్డి ద్వారా..ఇటు బీఆర్ఎస్ విష్ణువర్ధన్‌రెడ్డితో పీజేఆర్ అభిమానులను, బస్తీ వాసులకు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి.ఇదే సమయంలో పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో వచ్చిన ఈ ఉప ఎన్నికను పర్సనల్‌గా తీసుకున్న విష్ణువర్ధన్రెడ్డి..పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారు.

ఆమె వెంటే ఉంటూ సొంత సోదరిలా ఆమె గెలుపే తన గెలుపుగా భావిస్తూ జూబ్లీహిల్స్ గల్లీ గల్లీ తిరుగుతున్నారు.తాను బతికి ఉన్నంతవరకు ఇక్కడ కాంగ్రెస్ జెండాను ఎగురనివ్వనంటూ భీషణ శపథం కూడా చేశారు విష్ణు. జూబ్లీహిల్స్‌లో కచ్చితంగా గులాబీ జెండా ఎగురుతుందని, ఆ బాధ్యత తానే తీసుకుంటున్నానని విష్ణువర్ధన్ రెడ్డి గంటాపథంగా చెబుతున్నారు. ఇలా జూబ్లీహిల్స్‌లో అటు అక్కా, ఇటు తమ్ముడు.. ఒకరు కాంగ్రెస్ కోసం, మరొకరు బీఆర్ఎస్ కోసం తీవ్రంగా శ్రమించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎందుకంటే వీళ్ళిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థులు కాదు.కానీ ఒకరు మాజీ ఎమ్మెల్యే అయితే, మరొకరు జీహెచ్ఎంసీ కార్పొరేటర్. విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యేగా రెండు సార్లు మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి ఓడిపోయారు.

కానీ ఇప్పుడు అదే మాగంటి కుటుంబం కోసం ఆయన సతీమణి సునీత తరఫున బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు పనిచేస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. జూబ్లీహిల్స్ నుంచి మళ్ళీ తాను ఎమ్మెల్యే కావాలని బలంగా కోరుకోవాల్సిన విష్ణువర్ధన్ రెడ్డి..ఇప్పుడు మాగంటి సునీత కోసం పనిచేయాల్సి రావడం ఆసక్తికరంగా మారింది.ఇక ప్రస్తుతం కార్పొరేటర్‌గా ఉన్న విజయారెడ్డి కూడా ఎప్పటినుంచో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకుంటున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న విజయారెడ్డికి అవకాశం మాత్రం రావడం లేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సీరియస్‌గా పనిచేస్తూ..అధిష్టానం దృష్టిలో పడేందుకు..పార్టీ రాష్ట్ర పెద్దలను మన్ననలను పొందేందుకు విజయారెడ్డి ప్రయత్నం చేస్తున్నారట. జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే వచ్చే ఎన్నికల్లోనైనా తనకు ఖైరతాబాద్ టికెట్ దక్కడానికి ప్లస్ పాయింట్‌గా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారట విజయా రెడ్డి. ఫ్యూచర్ పొలిటికల్ ప్లాన్‌లో భాగంగా అక్కా కాంగ్రెస్ గెలుపుకోసం..తమ్ముడు బీఆర్ఎస్ విజయం కోసం శ్రమిస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# అధిష్టానాన్ని లైట్ తీసుకుంటున్న నేతలు

హైదరాబాద్, అక్టోబరు 16 తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి పదేళ్ల తర్వాత వచ్చింది. అయితే అధికారాన్ని నిలబెట్టుకోవాల్సిన నేతలు వీధిన పడుతున్నారు. చిల్లర గొడవలకు దిగుతున్నారు. అయితే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ ను అధినాయకత్వం నియమించినప్పటికీ నేతల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని పిస్తుంది. గతంలో ఉన్న ఇన్ ఛార్జిగా ఉన్న దీపాదాస్ మున్షీని తొలగించిన పార్టీ నాయకత్వం గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండే మీనాక్షి నటరాజన్ ను ఇన్ ఛార్జిగా నియమించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన మంత్రులే గొడవ పడుతుండటం కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను అయోమయానికి గురి చేసింది .. దీంతో మీనాక్షి నటరాజన్ కు కూడా నేతలు వెరవకుండా తమకు తోచినట్లే వ్యవహరిస్తున్నారంటున్నారు. నేతల్లో సఖ్యత కొరవడింది. ప్రభుత్వంలో మంత్రుల మధ్య కూడా సమన్వయం కనిపించడం లేదు. చిన్న చిన్న వాటికి వారు గొడవలకు దిగుతున్నారు. మీడియాకు ఎక్కుతున్నారు. మంత్రుల తీరుపై పార్టీ నాయకత్వం ఆగ్రహంగా ఉందని అంటున్నా మీనాక్షి నటరాజన్ మాత్రం ఎలాంటి నష్టనివారణ చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినపిస్తున్నాయి. ఒకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరిగే అవకాశముండటంతో వరసగా మంత్రులు గొడవలకు దిగడం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు... మీనాక్షి నటరాజన్ రాహుల్ కోటరీలో కీలకమైన నేత కావడంతో ఆమె పార్టీని సెట్ చేశారని అనుకున్నారు. ఆమె సాదాసీదాగానే ఉంటున్నారు. జీవనశైలి ఇక్కడ ముఖ్యం కాదు. పార్టీని గాడిలో పెట్టడం ముఖ్యమన్నది మీనాక్షి నటరాజన్ మర్చిపోతు న్నారన్నకామెంట్స్ వినపడుతున్నాయి. మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీలో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2024, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు. అయినా సరే నేతలు మాత్రం ఎటువంటి జంకు లేకుండా పార్టీ పరువును వీధికెక్కిస్తున్నారు. మంత్రులే కాదు ఎమ్మెల్యేలు కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పార్టీని ఇరకాటంలోకి నెడుతున్నారు. మీనాక్షి నటరాజన్ నేరుగా ఇక్కడి విషయాలను రాహుల్ గాంధీకి చేరవేసే చొరవ ఉన్నప్పటికీ ఆమె ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజుకో రగడ పార్టీని ప్రజల్లో నవ్వుల పాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు అధికారంలో కాంగ్రెస్ ఉంటుందని చెబుతున్నప్పటికీ పార్టీ నేతలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.

కోమటిరెడ్డి సైతం

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఎక్సైజ్ పాలసీని సమీక్షించాలని కోమటిరెడ్డి కోరారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకునేలా లిక్కర్ సిండికేట్లు వ్యవహరిస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం వేళ మద్యం దుకాణాలు తెరిచి ఉండటంతో పగలు, రాత్రనక మద్యం తాగుతూ ఆర్థికంగా కుటుంబాలు నలిగిపోతున్నాయని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అందుకే సాయంత్రం వేళల్లో మాత్రమే మద్యం షాపులు తెరిచేలా ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని మార్చాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మాత్రం తాను ఊరిలో వైన్ షాపునకు అనుమతిచ్చే ప్రసక్తి లేదని తెలిపారు. ఊరి బయట వైన్ షాపులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై తాను ప్రభుత్వంతో మాట్లాడతానన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో తాను రాజీపడబోనని చెప్పారు.

## గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు

### విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

న్యూఢిల్లీ అక్టోబర్ 16 గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇవాళ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన తన ఎక్స్ అకౌంట్ వేదికగా ఈ అంశాన్ని ప్రకటించారు. 2030లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇది భారత దేశానికి, గుజరాత్‌కు గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు, క్రీడా టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రధాని మోదీ విజన్ నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. అయితే 2036లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనుకుంటున్న భారత్‌కు.. కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ ఓ ప్లాట్‌ఫామ్‌గా నిలిచే అవకాశం ఉన్నది. నవంబర్ 26వ తేదీన స్కాట్‌లాండ్‌లోని గ్లాస్‌గోవ్‌లో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అహ్మదాబాద్ అంశాన్ని పరిశీలించనున్నారు.భారత్ 2010లో ఢిల్లీ వేదికగా కామన్‌వెల్త్ క్రీడలను నిర్వహించింది. అయితే ఆ క్రీడలపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. సరైన ప్లానింగ్ జరగలేదన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరిగిందన్నారు. అవినీతి ఆరోపణలు కూడా వచ్చాయి.

# ఐటీడీఏ కార్మికుల ఆందోళన

అదిలాబాద్, అక్టోబరు 16 ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు గత కొద్దిరోజులుగా ఆశ్రమ పాఠశాలలో పనిచేసే డైలీ వేజ్ వర్కర్స్ ధర్నా చేస్తున్నారు. వారంతా ఇప్పుడు నిరవధిక సమ్మె చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేసే రోజువారీ కార్మికులు, కాంట్రాక్ట్ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ ?చస్తున్నారు. నిరవధిక సమ్మె చేపట్టి ఆందోళన కొనసాగిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్ట్ వర్కర్స్ సిబ్బంది తాము గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నప్పటికీనీ చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు ఉద్యోగ భద్రత కూడా లేదంటూ నాలుగు నెలలకోసారి ఇచ్చే వేతనాలు కూడా సరిపోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 64 జీవోను విడుదల చేసిందని, ఆ జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. దినసరి ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, ఐటీడీఏ డైలీ వైస్ వర్కర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొడప మధునమ్మ, ఐటిడిఏ డైలీ వైస్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, మరియు ఆదిలాబాద్ అమెజ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ లు ఏబీపీ దేంతో తమ ఆవేదన వెలిబుచ్చారు. గత 43 రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కోనసాగుతోందని, ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయం ముందు 3 రోజులుగా 72గంటల నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని, ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తమని గుర్తించాలని తమ విద్యార్థులకు సేవలు అందించే విధంగా తమకు ఉద్యోగ భద్రత తో పాటు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఐటిడిఏ కార్యాలయం ముందు రాత్రి పగలు ఇక్కడే ఉంటూ రాత్రుల్లోనూ ధర్నా నిర్వహించడం జరిగిందని, అయినా ఏమాత్రం తనని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను పట్టించుకోవాలని.. ఆదుకోకపోతే తాము ఎలా బతకాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తమకి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం పెంచి తమని ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకొంటున్నారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం అదే విధంగా మంత్రుల ఇళ్లు, ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కేసీఆర్ ఫోటో లేకుండా కవిత యాత్ర

హైదరాబాద్, అక్టోబరు 16, భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేరుగా ప్రజల వద్దే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట పేరుతో రాజకీయ యాత్ర మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ ప్రయాణాన్ని.. తన లక్ష్యాలను కవిత మరోసారి వివరించారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఆరోపణలు, విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గులాబీ పార్టీ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. కవిత కూడా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ప్రజల వద్దే తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు. జాగృతి జనం బాటకు సంబంధించి కవిత సంచలన విషయాలను వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడానికి తాను ఈ యాత్ర చేపడుతున్నట్టు కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటుపడిపోయిందని.. ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని.. ప్రభుత్వ పెద్దలు మాత్రం రైజింగ్ తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో చెప్పడానికి తాను ఈ యాత్ర చేస్తున్నట్టు కవిత పేర్కొన్నారు. రాజకీయంగా కూడా తన స్థానాన్ని తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరం చేసుకోవడానికి అడుగులు వేస్తున్నట్టు కవిత వెల్లడించారు. యాత్రకు సంబంధించి విధివిధానాలు మరికొద్ది రోజుల్లో వెల్లడిస్తానని కవిత పేర్కొన్నారు. యాత్ర చేస్తున్న నేపథ్యంలో కవిత కెసిఆర్ ఫోటోలు లేకుండానే ప్రజల ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది విలేకరులు కవిత ఎదుట ప్రస్తావించారు. దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం చెప్పింది." కెసిఆర్ లాంటి వ్యక్తి కడుపున పుట్టడం జన్మజన్మల అదృష్టం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప అటువంటి భాగ్యం కలగదు. నాకు అది దక్కింది. కాకపోతే ఇప్పుడు రాజకీయంగా దారులు వేరయ్యాయి. అలాంటప్పుడు కేసీఆర్ పేరు చెప్పడం అనేది నైతికంగా సరైనది కాదు. చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకునే దుస్థితి నాకు లేదు. నేను వేరే దారి చూసుకుంటున్న. గతంలో జాగృతి సంస్థను ఏర్పాటు చేసినప్పుడు నేను కేసీఆర్ ఫోటో పెట్టలేదు. జయశంకర్ సార్ ఫోటో మాత్రమే వాడుకున్నాం. రాజకీయంగా ఆలోచనలు వేరే విధంగా ఉన్నప్పుడు కెసిఆర్ ను స్మరించడం సరైన విధానం కాదని" కవిత క్లారిటీ ఇచ్చారు. ఇటీవల కవిత జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత జాగృతి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. జిల్లాలలో పలు కమిటీలను ఏర్పాటు చేశారు. వారి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడిక జిల్లాల బాటను మొదలుపెట్టారు కవిత. ఈ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ బలమైన రాజకీయ పునాదులు వేసుకునేందుకు ఆమె అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తన యాత్రకు సంబంధించి శ్రేణులకు కవిత దిశా నిర్దేశం చేశారు.

అడుగులుగా ఆరోపణలు చేయకుండా సెటిల్డ్ గా మాట్లాడుతున్నారు కవిత. అందువల్లే మీడియా కూడా ఆమె వార్తలకు విపరీతమైన ప్రయారిటీ ఇస్తోంది






# శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుపతి, తిరుపతి శ్రీ స్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం సందర్భంగా గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఉదయం 5 గం.లకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన, నివేదన, శాత్తుమొర నిర్వహించారు. తదుపరి కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా గోడలకు (లేపనం) పూశారు. అనంతరం భక్తులను ఉదయం 09.30 గంటల తర్వాత సర్వ దర్శనానికి అనుమతించారు.

# తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు! కేటీఆర్ కీలక కామెంట్స్:



హైదరాబాద్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సంఘాలు జరపనున్న రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ మద్దతిచ్చింది. వివరాలు: నేడు బీసీ సంఘాలు జరపనున్న బంద్‌కు మద్దతు కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీసీ సంఘాల నేతలు, రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా తాము చెప్పామని తెలిపారు. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు తాము కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు ఇచ్చామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపైన ఐదు రకాలుగా మాట్లాడుతోందని విమర్శించారు. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెబుతుందని మండిపడ్డారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని తాము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చిందని చెప్పారు. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని ఖచ్చితంగా త పార్టీ తరఫున నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని తమ పార్టీ తరఫున సపోర్ట్ చేస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటామని అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతంరిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, మోదీ ఇద్దరు కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుందని అన్నారు. ఇండి కూటమి, ఎన్డీయే రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందామని పిలుపునిచ్చారు. అక్టోబర్ 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.

# ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలు అనకాపల్లిలో.




అల్లూరి జిల్లా పాడేరు సెప్టెంబర్ 17: ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలు నవంబర్ 8, 9 తేదీలలో అనకాపల్లిలో జరగనున్నాయని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కే. శాంతి,వి.సత్యవతి, జిల్లా కోశాధికారి ఈ.పార్వతి కార్యదర్శి ఎం. సూర్య కళ తెలిపారు. ఈరోజు దొడ్డి రామానాయుడు భవనంలో పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నేషనల్ హెల్త్ మిషన్ ఏర్పడి 20 సంవత్సరాలు అయిందని, గత 20 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతంలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రజల వైద్య సేవలు అందిస్తున్నారని హెచ్ ఐ వి, లెప్రసీ, క్షయ వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలను చైతన్యం చేస్తున్నారని, గ్రామంలో ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత కోసం నిరంతరం ప్రజల్ని చైతన్యం చేస్తున్నారని, ఆశా కార్యకర్తల కృషి వలన మాత, శిశు మరణాలు తగ్గి ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగిందని దీనికి కారణం ఆశా కార్యకర్తల కృషి చేయడమని ఈ ఆశా కార్యకర్తల సంఘం ఐదవ రాష్ట్ర మహాసభ అనకాపల్లిలో జరగనున్నదని ఈ మహాసభ కి రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి 300 మంది ప్రతినిధులు, ఆశా వర్కర్స్ యూనియన్ అఖిల భారత నాయకులు హాజరవుతారని దీనిని జైప్రధానికి ప్రజలు సహకరించాలని .వి. సత్యవతి.ప్రధాన కార్యదర్శి కోరారు.

## 120 మంది నక్సల్స్ తో కలిసి లొంగిపోనున్న ఆశన్న..!

హైదరాబాద్ అక్టోబర్ 16 మావోయిస్టు అగ్రనేత ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోనున్నాడు. ఆశన్న అలియాస్ రూపేష్ సుమారు 120 మంది నక్సల్ తో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయే అవకాశం ఉంది. ములుగు జిల్లాకు చెందిన ఆశన్న1991 లో పీపుల్స్ వార్ పార్టీలో చేరారు. 1999 లో పీపుల్స్ వార్ యాక్షన్ టీం అధిపతిగా నియామకమయ్యారు. 2003లో అలిపిరిలో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పేల్చివేత, 2000 అప్పటి హోంమంత్రి మాధవరెడ్డిని చంపిన ఘటనలో ప్రధాన నిందితుడిగా ఆశన్న ఉన్నారు. రెండు రోజుల క్రితం మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మల్లోజుల వేణుగోపాల్ 60 మంది మావోయిస్టులతో పాటు పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రితో మంగళవారం గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే.

## పటాన్చెరువులో ప్రారంభమైన 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలు.

### చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే : పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

### రానున్న కామన్వెల్త్ ఒలంపిక్ క్రీడల్లో పథకాల సంఖ్య పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : రఘునందన్ రావు మెదక్ ఎంపీ

### విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొనాలి : గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరువు ఎమ్మెల్యే ఎమ్మెల్యే.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్చెరు మైత్రి క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి, 69వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు,రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా ముందుగా క్రీడా ప్రాంగణంలో క్రీడాజ్యోతిని క్రీడా పతాకాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఈ మూడు రోజులు అత్యంత కీలకమన్నారు,ఈ మూడు రోజులపాటు జరిగే క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు, చదువుతోపాటు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలను ప్రాముఖ్యం లభించే వీలు ఏర్పడుతుందన్నారు, క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేలా ప్రతి ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు,ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరువులో జరిగేలా ఆతిథ్యం కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, ప్రపంచంలో అత్యధిక జనాభా మన దేశంలో ఉన్నప్పటికీ కామన్వెల్త్ ఒలింపిక్ క్రీడల్లో పథకాల పట్టికలో మన దేశం చివరి స్థానంలో ఉంటున్నదన్నారు. అలాంటి పరిస్థితి రూపుమాపేందుకు ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఒలంపిక్ క్రీడా పోటీల వరకు పథకాల పట్టికను దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు




విద్యార్థుల తల్లిదండ్రులు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యం అనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రహించాలన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక కావాలని క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక దృఢత్వం తోపాటు విద్యా ,ఉపాధి అవకాశాల లో పుష్కలమైన అవకాశాలు వస్తాయని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు,ఈ సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... గత పది రోజులుగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులకు అధికారుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు,ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా క్రమశిక్షణకు క్రీడా పోటీల్లో పాల్గొనాలని తమ పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, విద్యార్థులకు అవసరమైన భద్రత పరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అభద్రతాభావానికి గురి కాకుండా స్వేచ్ఛగా క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఏర్పాటు విద్యార్థులు క్రమశిక్షణతో రెఫరీలు ,కోచులు చెప్పిన విధంగా క్రీడా పోటీల్లో పాల్గొని 69 వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల విజయవంతం కోసం కృషి చేయడంతో పాటు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి తమ పాఠశాలలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ, క్రీడా శాఖల అధికారి ఖాసీం బేగ్ , ఆర్డిఓ రాజేందర్, సంబంధిత శాఖ అధికారులు,కోచ్ లు, ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు , ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీసు ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు "ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్" కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు,పోలీస్ ఫ్లాగ్ డే/ పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాలలో భాగంగా "అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే" అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన 3-ఫోటోలు, తక్కువ నిడివి (3-నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ మాత్రమే ఈ పోటీల నామినేషన్లకు పంపించాల్సి వుంటుంది. షార్ట్ ఫిలిమ్స్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ 3-ఫోటోలను పెన్ డ్రైవ్లో సాఫ్ట్ కాపీ ని రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 22వ తేదీలోపు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ పి.ఆర్.వో సెక్షన్ లో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం పి.ఆర్.వో నెంబర్ 8712539040 కు సంప్రదించాలన్నారు.

## నిద్ర, ఆహారం మార్పుతో రోగాలు

కూకట్ పల్లి నిద్ర ఆహారం వేళలు మారడంతో కనీస శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాలతో మనిషి రోగాల బారిన పడుతున్నాడని షుగరు బిపి మెటబాలిజం మతిమరుపు వంటి రుగ్మతలు చోటు చేసుకుంటున్నాయని కెపిహెచ్బి కాలనీలోని సహస్ర క్లినిక్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి హెచ్చరించారు. వీటికి కారణం జంక్ ఫుడ్ తినడం రాత్రి సమయంలో పని చేయడం, పగలు నిద్రపోవడం, సెల్ఫోన్, కంప్యూటర్ యూసేజ్ పెరిగిపోవడం లాంటివి దోహదపడతాయి అన్నారు. చిన్నపిల్లల సైతం ఒబిసిటీ మధుమేహం బారిన పడటానికి కారణం శారీరక శ్రమ లేకపోవడం స్కూల్లోనూ, కనీసం ఇంట్లోనైనా ఆడుకునే పరిస్థితి లేకపోవడం పెద్ద కారణంగా చెప్పొచ్చు అన్నారు ఇలాంటి వారిని వాటిని నివారించాలంటే సమయానికి తినడం నిద్రపోవడం, వేకువనే లేవడం, ఆటలు ఆడటం, వేగంగా నడక వంటివి చేయాలని సూచించారు.

ప్రస్తుత తరంలో నిద్రలేమికి చికిత్స చేయడానికి తాజా మందులు, ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. మంచి జనరల్ ఫిజిషియన్, న్యూరోసైకియాట్రిస్ట్ వైద్యుల సహాయంతో రోగులు బాగా చికిత్స పొందవచ్చు. సంతోషకరమైన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు.

## సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు సాధ్యం




రాయచోటి, అక్టోబర్ 16: విద్యా, వైద్య, శిశు సంక్షేమ శాఖలు అతి ముఖ్యమైనవని వీరంతా కలసి సమన్వయం తో పని చేసి సత్ఫలితాలు దిశగా జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని "ఆరోగ్యవంత మైన మహిళా - శక్తి వంతమైన కుటుంబానికి బలమైన పునాది" అనే అంశం తో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జిల్లా లో ఒక నెల పాటు నిర్వహించి జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయచోటి లోని సుధా కన్వెన్షన్ హాల్ నందు మాసోత్సవాల ముగింపు కార్యక్రమం లో ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో జరిగే పోషణ అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం "ఆరోగ్యవంత మైన మహిళా - శక్తి వంతమైన కుటుంబానికి బలమైన పునాది" అనే అంశం పైన దాదాపు ఒక నెల నుంచి ఈ పోషణ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఒక జాతీయ స్థాయి కార్యక్రమం ప్రతి సంవత్సరం ఒక నెల పాటు ఈ పోషణ అభియాన్ కార్యక్రమం జాతీయ స్థాయిలో ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో జరుపుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ప్రతి సంవత్సరం ఒక్కొక్క థీమ్స్ మీద ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నాయని ఈ సంవత్సరం దీనికి కొన్ని థీమ్స్ సెలెక్ట్ చేయడం జరిగిందని ఇందులో భాగంగా పిల్లలలోఊబకాయం ఉండడం, మనం తినే ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండడం వల్ల ఏ విధంగా ఆరోగ్య సమస్యలు రావచ్చు దీని గురించి ఈ ఇయర్ థీమ్ పెట్టడం జరిగిందని తర్వాత ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ చిన్న వయస్సులో పిల్లల్ని ఎలా బాగా చూసుకోవాలి. ఏ విధంగా వారికి మంచి ఎడ్యుకేషన్ మరియు ఆహారం దాన్ని మనకి ఏ విధంగా మంచి పోషణ అందిస్తుంది, దీని గురించి ఈ సంవత్సరం థీమ్ పెట్టడం జరిగింది. ఈ ఏరియాలో పండుతున్న క్రాప్స్ కానీ, కూరగాయలు, ఫ్రూట్స్ అవన్నీ మనం తింటే ఈ ఏరియాకి ఉన్న అనుకులతను వాతావరణ ప్రకారం మనకి ఒక మంచి పోషణ దీని ద్వారా దొరుకుతుందని తెలిపారు. గతం లో పార్వతీపుర, మన్యం జిల్లాలు ఏర్పడిన తరువాత అక్కడ అనుభవాన్ని పంచుకుంటూ..అక్కడ 1000మంది పిల్లలు పుడితే వారిలో దాదాపు 25 మంది పిల్లలు పౌష్టికాహార లోపం వల్ల పుట్టిన సంవత్సరం లోపు చనిపోతున్నారని తెలియజేసారు. దీనికి రకరకాల కారణాలతో ముఖ్యంగా బరువు తక్కువుగా ఉండటం, తల్లి గర్భం దాల్చిన సమయం లో ప్రతి రోజు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార లోపం మరియు వారికీ 9 నెలల పాటు అందించాల్సిన వైద్య సదుపాయాలు అందకపోవడం తదితర కారణాలే కాకుండా డెలివరి సమయం లో ప్రతి నెలలో దాదాపు మాత శిశు మరణాల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటం గమనించడం జరిగిందని తెలిపారు. వీటి అన్నిటికి పరిష్కారం ఇలాంటి కార్యక్రమాలను క్రింది స్థాయికి తీసుకువెళ్లి అవగాహన కల్పించడం ముఖ్యమని తెలియజేశారు.ఇలాంటి కార్యక్రమాలను విద్యా, వైద్య, శిశు సంక్షేమ శాఖలు అతి ముఖ్యమైనవని వీరంతా కలసి సమన్వయం తో పని చేసి సత్ఫలితాలు దిశగా జిల్లాను ముందుకు తీసుకు వెళ్ళాలని సూచించారు. ఈ నెల రోజులు పాటు 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చక్కగా నిర్వహించిన జిల్లా సిబ్బంది కి మరియు అంగన్ వాడి కార్యకర్తలకు జిల్లా కలెక్టర్ వారిచే మొమెంటో లను అందించారు. ఆననీతరం కొంత మంది స్త్రీ లకు గర్భిని ఆహ్వానం శ్రీమంతం కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మొదటగా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన సేల్ఫీ పాయింట్ వద్ద ఫోటో తీసుకోని ఆనంతరం ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ ను సందర్శించారు.ఈ కార్యక్రమం లో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ పిడి హైమవతి, నగరపాలక సంస్థ కమిషనర్ రవి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరమ్మ, జి.సి.డి.వో మాధవి, అంగన్వాడి, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టరేట్లో పలు శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జీఎస్టీ తగ్గింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ (బంగ్లా) వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, జిల్లా అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ర్యాలీ భాగంగా ప్రజలందరికీ జీఎస్టీ 2.0 వల్ల కలిగే లబ్ధి గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఒక దేశం ? ఒక పన్ను" అనే సిద్ధాంతంతో కేంద్ర ప్రభుత్వం 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు అమలులోకి వస్తున్న జీఎస్టీ 2.0 దేశంలోని అతిపెద్ద ఆర్థిక సంస్కరణలలో ఒకటని తెలిపారు. దీని ద్వారా 99 శాతం వస్తువులపై పన్ను రేట్లు తగ్గి ప్రజలకు లాభం చేకూరుతుందని వివరించారు. గతంలో 18% లేదా 12% జీఎస్టీ ఉన్న వస్తువులకు ఇప్పుడు 5% లేదా 0% జీఎస్టీ అమలవుతుందని పేర్కొన్నారు.జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంవత్సరానికి సుమారు రూ.8,000 కోట్లు ఆదాయం తగ్గినప్పటికీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్కరణకు అంగీకారం తెలిపిందని అన్నారు. ఈ తగ్గింపు వల్ల ప్రజల చేతుల్లోనే డబ్బు మిగిలి, వారందరికీ లబ్ధి చేకూరుతుందని తెలిపారు.జీఎస్టీ 2.0 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "సూపర్ జీఎస్టీ ? సూపర్ సేవింగ్స్" అనే కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి వారం వేర్వేరు ఇతివృత్తాలతో ఈ కార్యక్రమాలు కొనసాగు తాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వివరాలను తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పాత మరియు కొత్త రేట్లు సులభంగా తెలుసుకోవచ్చని, ఇందుకోసం ప్రత్యేక వెబ్సైట్ కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించాయని, ప్రజలందరూ తగ్గిన పన్ను రేట్లను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిటిఓ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జి. రవి, అసిస్టెంట్ కమిషనర్ ఎస్. సౌమ్య, వివిధ కంపెనీల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.బి.కొత్తకోట మండలం గుండ్లపల్లి గ్రామ పరిధిలోని 110 వ కిలోమీటర్ దగ్గర ఉన్న హెచ్.ఎన్.ఎస్.ఎస్ పుంగనూరు బ్రాంచ్ కాలువను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలువ ఈరోజు మధ్యాహ్నం తెగిపోయిందని తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్.ఎన్.ఎస్.ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లతో కలిసి కాలువ దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి, నీటి ప్రవాహం ఎటు వెళ్తుందో వివరాలు అడిగారు. ఇంజినీర్లు సమాధానమిస్తూ ? కాలువ నుండి సమీపంలోని చెరువులకు నీటిని మళ్లిస్తున్నామని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, సమీప చెరువులకు నీటిని సురక్షితంగా మళ్లించే ఏర్పాట్లు చేయాలని, వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. హంద్రీనీవా కాలవ సమీప గ్రామాలలోని జెసిబి ట్రాక్టర్ ఓనర్ లను వీఆర్వో, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచు, కొంత మంది కూలీలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి అత్యవసర పరిస్థితులలో ఏ వేళలో అయినా వచ్చేందుకు సిద్ధంగా ఉండే విధంగా తరచుగా సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఇంకా ఏదైనా ఇలాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం ముందుగానే గుర్తించి ప్రజలను అప్ర మత్తం చేసి ఇలాంటి పంట ప్రాణానిష్టం జరగ కుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భం గా కాలువకు గండి పడినప్పుడు తాము ఇబ్బందులు పడుతున్నామని త్వరగా బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను గుండ్లపల్లి ప్రజలు కోరగా... దీనికి సంబంధించి ప్రపోజల్ ఉన్నదని త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

## కంటోన్మెంట్ భూమి కావచ్చు కానీ అది ప్రజల భూమి

### కళ్ళు నెత్తికెక్కి మాట్లాడుతున్న కంటోన్మెంట్ సీఈవో

### పేదవారిని ఇబ్బంది పెట్టే చర్య మంచిది కాదు

### సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ లో ఎంపి ఈటల రాజేందర్

హైదరాబాద్ అక్టోబర్ 16 కంటోన్మెంట్ భూమి కావచ్చు కానీ అది ప్రజల భూమి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న... ఆ భూములు ప్రజలవే కదా. జూబ్లీ బస్టాండ్ పక్కన షాపులు కూలగొట్టడం పై నేను నిరసన వ్యక్తం చేశాను. పేదవారిని ఇబ్బంది పెట్టే చర్య మంచిది కాదని హెచ్చరించారు. కింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మీటింగ్లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఏలా పడితే అలా పర్మిషన్ ఇచ్చి కంటోన్మెంట్ అంతా పాడైపోయింది మరోసారి అలాంటి పరిస్థితి తీసుకురావద్దన్నారు. కంటోన్మెంట్లో 100 ఏళ్ల క్రితం ఈ కంటోన్మెంట్ లో పనిచేసే వాళ్లు 99 సంవత్సరాల లీజు ప్రకారం 60 గజాలలో ఇల్లు కట్టుకున్నారు. ఆ లీజులో ఇల్లు కట్టుకున్న వారికి పర్మినెంట్ గా ఇళ్ళు మంజూరు చేయాలని మంత్రి గారికి దరఖాస్తు పెట్టామని చెప్పారు.కంటోన్మెంట్లో అక్కడక్కడ పేదవారు రోడ్డు పక్కన చిన్న చిన్న హోటల్స్ పని చేసేవారు, బాటిల్స్ అమ్ముకునేవారు షెడ్లు వేసుకొని బతుకుతున్నారు. కంటోన్మెంట్ బోర్డ్ వారు నోటీసులు ఇవ్వకుండా సామాన్లు తీసుకునే సమయం ఇవ్వకుండా షాప్స్ అన్ని కూలగొట్టి వారిని ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజా ప్రతినిధులకు ఏం సంబంధం అని కంటోన్మెంట్ సీఈవో మాట్లాడుతున్నారు...?అవి కళ్ళు నెత్తికెక్కి మాట్లాడిన మాటలు. అధికారులు వస్తుంటారు పోతుంటారు కానీ ప్రజల మధ్య ఉండేది ప్రజా ప్రతినిధి కదా. రూల్స్ కు విరుద్ధంగా ప్రజలను వేధించే ప్రయత్నం చేసినా.. పర్మిషన్ ఇచ్చినా.. అడ్డుకునే వాడు, ఆపేవాడు ప్రజాప్రతినిధి. కంటోన్మెంట్లో ఏం జరుగుతుందో ఒక డీటెయిల్ రిపోర్ట్ రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ గారికి ఇచ్చి ఇలాంటివి జరగకుండా చూడడానికి నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు.

## బద్వేలు లో సూపర్ జీఎస్టీ పై ఆర్టీవో అధికారుల అవగాహన బైక్ ర్యాలీ.

బద్వేలు సిద్దవటం రోడ్డులోని ఆర్టీవో కార్యాలయం వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి కొనసాగిన ర్యాలీ...జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎంవిఐ శేఖర్ రావు, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప...ఈ కార్యక్రమంలో ఏ సిటీవో విజయలక్ష్మి , డి సి టి ఓ ,శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్ పట్టణంలోని డ్రైవింగ్ స్కూల్ బైక్ షోరూం షోరూంలా యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో రెవెన్యూ ,మరియు సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## శృంగేరి పీఠాధిపతి కి ఘన స్వాగతం పలుకుదాం.
## వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ పట్టణంలో బిజెపి వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న వేములవాడ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దైవ సంబంధులు శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి మహాస్వామి 19/10/2025 ఆదివారం రోజున వేములవాడకు ధర్మ విజయ యాత్రలో భాగంగా విచ్చేస్తున్నందున ఆయనకు హిందూ బంధువులందరూ పాల్గొని ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు భారతదేశంలో నాలుగు పీఠాలను స్థాపించి వాటిని సంరక్షిస్తున్న దైవ సమానులు శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వామి ధర్మ విజయ యాత్రలో భాగంగా శంకరమఠం అభినవ విద్యా తీర్థ సదనం బ్రాహ్మణ నిత్యాన్న సత్రం కుంబాభిషేకానికి విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహిళలు ప్రతి ఒక్క హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన అనుగ్రహ భాషణం పొందాలని కోరారు. శృంగేరి పీఠాధిపతి దర్శనం మన జన్మ జన్మల పుణ్యంగా భావించి అందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, కోలా కృష్ణ స్వామి, బండ మల్లేశం యాదవ్, రుద్రంగి వెంకటేశం, సంటి మహేష్, బిల్లా కృష్ణ హరి, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, సాయి, కటకం శ్రీనివాస్, అన్నం నరసయ్య, నామాల శేఖర్, చిక్కుడు మల్లేశం, పిన్నింటి హనుమాన్లు, జవ్వాజి శేఖర్, గుంటి కనకయ్య, మైలారం శ్రీనివాస్, రాజు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో నాకాబంది.. 28 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో సీజ్..



**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 16:** సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మొహంతి, ఐపీస్ ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో నాకబంది నిర్వహించారు. బాలానగర్ డీసీప్ సురేష్ కుమార్, ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో రాజు కలనిలోని దుర్గామాత గుడి రోడ్, గౌతమ్ నగర్ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తా, గూడెన్మెట్ చౌరస్తా ప్రాంతాలలో రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 2 గంటల వరకు బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నాకబంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ ఆర్డర్, సిసీఎస్, ఎస్ఓటి, ఏఆర్, స్పెషల్ పార్టీ నుండి మొత్తం 85 మంది పోలీసులు 4 బృందాలుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాహనాలను తనిఖీ నిర్వహించి, మొత్తం 674 వాహనాలను తనిఖీ చేసి, వాహన యాజమానులు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలతో పాటు, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు లేని 28 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజల భద్రతను నిర్ధారించడానికి, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి ఈ నాకాబందీ కార్యక్రమాన్ని చెప్పటినట్టు అన్నారు. ఈ నాకాబంది కార్యక్రమం ద్వారా పాత నేరస్తులను గుర్తించటం, మద్యం, మాదకద్రవ్యాలు, అక్రమ నగదు బదిలీ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచటం, అంతేకాక మాదకద్రవ్యాలు సేవించిన వారిని గుర్తించడం. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే తగిన చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు.

## సంజీవని హాస్పిటల్ ముందు ధర్నా

### - ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ
### - పోలీసుల జోక్యంతో ధర్నా విరమించిన బాధితుడు పడాల కిరణ్ గౌడ్.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 16**జమ్మికుంట పట్టణంలోని సంజీవని హాస్పిటల్ ముందు పడాల కిరణ్ గౌడ్ ధర్నా చేపట్టాడు. ఆయన మాట్లాడుతూ గతంలో తాను సంజీవని హాస్పిటల్లో భాగస్వామిని, నాకు రావలసిన డబ్బులు విషయంలో నాకు అన్యాయం జరిగినందున నేను ధర్నా చేస్తున్నానని తెలిపారు. సంజీవని హాస్పిటల్ వారు నాకు చెల్లించవలసిన డబ్బులు చెల్లించకుండా నాకు చావే శరణమని అన్నారు. సుమారు పది గంటలపాటు ధర్నా చేసినప్పటికీ సంజీవని ఆసుపత్రి వారు స్పందించడం పోవడంతో తీవ్ర నిరాశ చెందిన కిరణ్ భార్య హాస్పిటల్ ఎదురుగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు.



సంఘటన స్థలానికి చేరుకున్న జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ బాధితుడు కిరణ్ కు నచ్చజెప్పి తనకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా కల్పించారు కిరణ్ ధర్నా విరమించారు.

## మిషన్ భగీరథ లీకేజ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల మమత రోడ్ మరియు వైరా వెళ్లె రోడ్ జంక్షన్ నందు మున్సిపాలిటీ మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ మరియు గేటు వాలు మున్సిపాలిటీ మిషన్ భగీరథ అధికారులతో అధికారులతో మాట్లాడి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ మరియు ఆ డివిజన్ కార్పొరేటర్లు దగ్గరుండి మరమ్మత్తులు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ రవి, 19 డివిజన్ లైన్మెన్ ప్రభాకర్, ఇరు డివిజన్ ల ఆపరేటర్లు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు వెలుగు సాహితీ వేదిక అవార్డు అందుకున్న షేక్ మాయ మస్తాన్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల బొక్కలగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ మాయ మస్తాన్ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి. 2025 -2026 అంతర్జాతీయ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ శ్రీ త్యాగరాయ కళావేదిక లో జరిగాయి . ఖమ్మం జిల్లా వారికి మ్యాజిక్ కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక అవార్డు అందుకున్నరు . ఈ అవార్డును తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజకుమార్ చార్యులు , తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళా భరణం కృష్ణ మోహన్ రావు , ప్రముఖ జ్యోతిష్య నిపుణులు దైవజ్ఞ శర్మ గురువు , తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి లు అందించారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మస్తాన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి మ్యాజిక్ రంగంలో మ్యాజిక్ ని కష్టపడి నేర్చుకున్నానని , వారిది వీధి గారడి చేసుకునే కుటుంబంలో నుంచి వచ్చానని , నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి మ్యాజిక్ ఐటమ్స్ నేర్చుకొని మ్యాజిక్ రంగంలో అందరూ మెచ్చుకునే విధంగా ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ప్రోగ్రామ్స్ చేస్తున్నని అన్నారు . తన ప్రతిభను చూసి పెద్దలు మహానంది అవార్డును ఇచ్చారని తెలిపారు . మరికొన్ని మ్యాజిక్ సామాన్లు కొనుక్కొని ఇంకా చాలా ప్రోగ్రాలు చెయ్యడానికి ఆర్థిక సహాయం కింద ప్రభుత్వం లోన్స్ ఇప్పించాలని కోరారు

## చిన్నపిల్లల్లో పౌష్టికాహార సమస్యల పరిష్కారానికి 'పోషణ అభియాన్

### పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది ఎంపీ రఘునందన్ రావు.
### ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర కీలకం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.



**సంగారెడ్డిజిల్లాప్రతినిధిఅక్టోబర్ 16(ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమం గురువారం పటాన్చెరువులో ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓ జయరాం నాయక్, స్థానిక కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నాగేష్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా జరుపుకుంటూ, నెల రోజుల పాటు జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు,ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు వివిధ





కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి,గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. గత నెలలో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని తెలిపారు,ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలు ఖచ్చితంగా నమోదు చేసి రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు,అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసిన పిల్లలను దగ్గరలోని పిహెచ్సీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించాలి. అంగన్వాడీ సిబ్బంది, వైద్యుల సమన్వయంతో శ్యామ్ పిల్లల (పోషకాహార లోపం ఉన్న పిల్లల) సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలి. మంచి పోషకాహారం అందించడం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల బాధ్యత అని కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది. భారతదేశం యువశక్తి తో నిండిన దేశం. భావి భారత పౌరులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పోషణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం అవసరం అన్నారు,మన పెరటి తోటల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు వంటి స్థానిక ఆహార పదార్థాలు వాడటం ద్వారా అనేక పోషక లోపాలను నివారించవచ్చు అంగన్వాడీ సిబ్బంది, ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించాలి అని సూచించారు,ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర మరువలేనిది. ఇంటింటికీ వెళ్లి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించడం అభినందనీయం అన్నారు,పోషణ మాసం ముగింపు సందర్భంగా 300 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 50 మంది పిల్లలకు అక్షరాభ్యాసం, 50 మంది పిల్లలకు అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీడీపీఓలు చంద్రకళ, ప్రియాంక, సుశీల, మధులిక, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్. రాజశ్రీ షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** గత రెండు రోజులుగా ఆదిలాబాద్ అర్బన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ వన్ మరియు మావల మండలం మావల ఉన్నత పాఠశాల మరియు ఆదిలాబాద్ రూరల్ మండలం ఎంపీపీ ఎస్ యాపలగూడ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఆధార్ కరెక్షన్, బయోమెట్రిక్ అప్డేట్ మరియు బర్త్ సర్టిఫికెట్ రెసిడెన్సి సర్టిఫికెట్స్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి శ్రీ రాజశ్రీ గారు తెలియజేశారు. ఈ క్యాంపు లలో అన్ని సర్టిఫికెట్స్ అన్ని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒకే దగ్గర తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని ,దీనివల్ల మన జిల్లా విద్యార్థులు అపార్ ఐడిని అందరూ కలిగి ఉండడానికి సహకరిస్తుందని, దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ మూడు మండలాల పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పిల్లల ఆధార్ కార్డులలో అపారు జనరేషన్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఈ కేంద్రాలలో చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి వి ఎన్ రాజు ఈ డిస్టిక్ మేనేజర్ రవి గారు సెక్టోరల్ అధికారులు రఘు రమణ, తిరుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి మరియు మండల విద్యాధికారులు సోమయ్య మరియు రమేష్ రెడ్డి గారు పాల్గొన్నారు.



# పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

## అంగన్వాడీ పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**అక్టోబర్ 16, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు



నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, సారెలు పంపిణీ చేసి సామూహిక సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పోషకాహార స్టాళ్లను పరిశీలించి, టీచర్ల సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సీడీపీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

## జిమ్ లోస్టెరాయిడ్స్

విజయవాడ, అక్టోబరు 15 అదో జిమ్.. చాలామంది ఉదయాన్నే అక్కడకు చేరుకుని వ్యాయామాలు చేస్తున్నారు.. ఈ క్రమంలోనే.. పోలీసులు ఎంట్రీ ఇచ్చి తనిఖీలు చేయడం మొదలు పెట్టారు.. దీంతో అక్కడ ఏం జరుగుతోందనన్న టెన్షన్ మొదలైంది.. కట్ చేస్తే.. భారీగా స్టెరాయిడ్స్ లభ్యమయ్యాయి.. ఈ షాకింగ్ ఘటన విజయవాడలో చోటుచేసుకుంది.. జిమ్ లో పోలీసులు పెద్ద ఎత్తున స్టెరాయిడ్స్ ను స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. విజయవాడలోని ఎనీటైమ్ ఫిట్నెస్ సెంటర్‌లో రసూల్ అనే యువకుడు జిమ్‌కి వచ్చే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నగరంలోని పలు జిమ్‌లకు కూడా రసూల్ స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించారు. సమీర్ అనే హెల్త్ సప్లిమెంట్స్ అమ్మే సునీల్ వ్యక్తితో కలిసి స్టెరాయిడ్స్ అమ్ముతున్నట్లు తేలింది. దీంతో ఈగల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎనీటైమ్ ఫిట్నెస్ సెంటర్‌లో సంయుక్తంగా దాడులు చేశారు.. ఈ తనిఖీల్లో భారీగా స్టెరాయిడ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.సమీర్, సునీల్ జిమ్‌లల్లో యువకులకు స్టెరాయిడ్స్ సరఫరా చేస్తున్నట్లు పక్కా సమాచారంతో ఈగల్, టాస్క్‌ఫోర్స్ బృందాలు సంయుక్తంగా ఈ దాడులు చేసినట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న సమీర్ స్నేహితుడు సునీల్ కోసం పటమట పోలీసులు గాలిస్తున్నారు. కాగా.. విజయవాడలో భారీగా స్టెరాయిడ్స్ పట్టుకోవడం కలకలం రేపింది.

# తెలంగాణ బిసి బందును విజయవంతం చేద్దాం. 42 శాతం బిసి. రిజర్వేషన్లను రక్షించుకుందాం.



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / పార్టీలకతీతంగా బీసీలు మద్దతు ఇవ్వాలి.
మర్పల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవర దేశి. అశోక్.

ఈ నెల 18వ తేదీ అనగా శనివారం నాడు బిసి. జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ బిసి బందును మర్పల్లి మండల కేంద్రంలో విజయవంతం చేద్దామని మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవర దేశి అశోక్ మర్పల్లి మండల బీసీ వర్గాలను కోరారు. గురువారం నాడు ఆయన ప్రజా దర్బార్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాలకు రాజకీయంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి విఫలమైందని అన్నారు. పార్టీలకతీతంగా 2025. అక్టోబర్ 18వ తేదీ నాడు పట్టిన తెలంగాణ బంద్, బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని, తద్వారా 42 శాతం బీసీ . రిజర్వేషన్లను రక్షించుకుందామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టులోనే గాక సుప్రీం కోర్టులో కూడా కేసులు వేసి విఫలమైందని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చే బి క్ష కాదని, ఇది మన హక్కు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందనే నమ్మకం ఉందని, అందుకు ప్రతి బీసీ బిడ్డలం ఈ బందులో పాల్గొందాం, మన రిజర్వేషన్లను సాధించుకుందామని మర్పల్లి మండల బీసీ వర్గానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, పట్లూరు గ్రామ మాజీ సర్పంచ్ అయిన దేవర దేశి ఇందిరా అశోక్ మర్పల్లి మండల బిసి వర్గాలకు విజ్ఞప్తి చేశారు

# ప్రచార రథం పై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు.

**భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి.**
**రాజన్న ఆలయం పురాతన ఆలయం, రాతి కట్టడాలే నిర్మించాలి.**
**5 వేలకు పైగా చిరు వ్యాపారస్తులు ఉన్నారు. వారి జీవనోపాధి ఎలా?**
**ఆలయ ఉద్యోగులకు జీతభత్యాలు ఎలా చెల్లిస్తారు.**
**అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేయవద్దు.**
**సమ్మక్క, సారక్క మహాశివరాత్రి జాతర తర్వాతే రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయాలి**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం నిరంతరంగా కొనసాగాలని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మాజీ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తులలో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం ఎల్ఈడి స్క్రీన్ పై చూపిస్తామని, ప్రచార రథం పై దేవుడుని చూపిస్తామని చెబుతున్నారు. ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా? ఇది ఏ విధమైన ఆలోచన? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, జాతరలు ముఖ్యంగా సమ్మక్క బిసారక్క, మహాశివరాత్రి జాతర వరకు ఆలయాన్ని మూసివేయకుండా నిరంతరం దర్శనం కొనసాగించాలన్నారు. రాజన్న ఆలయం చుట్టుపక్కల సుమారు 5 వేలకు పైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కొనసాగిస్తున్నారని, ఆలయ మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక కష్టాలు పడతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాజన్న ఆలయం పురాతన కట్టడం కావడంతో కాంక్రీట్ నిర్మాణాలు కాకుండా కృష్ణశిలలతో రాతి కట్టడాలతో నిర్మించాలని సూచించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. అలాగే రాజన్న ఆలయాన్ని ఆ శైలిలోనే అభివృద్ధి చేయాలని అన్నారు. అదేవిధంగా ఆలయ విస్తరణలో భూసేకరణ సమయంలో ఒక్క ఎకరానికి 93 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించి 35 ఎకరాల మేర విస్తీర్ణ జరిపినది కూడా బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలము లో నేనని గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధి ఎంత వ్యయంతో జరుగుతుందో, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆయన ప్రశ్నించారు. భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి, ముందుగా క్యూ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మించండి. గర్భగుడిలో పిల్లర్లు తీయడం, పెద్ద మిషన్లతో తవ్వకాలు చేయడం వల్ల ఆలయానికి పగులు వస్తే బాధ్యత ఎవరిది అని ఆయన ప్రశ్నించారు.
జాతరలను దృష్టిలో ఉంచుకొని మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. రాజన్న దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగిస్తూ వారి మనోభావాలను కాపాడాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని చల్మెడ లక్ష్మీ నరసింహ రావు, కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు.
ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు కొండ కనకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, నాయకులు కటకం మల్లేశం, గణేష్, వెంకట్ రెడ్డి, హింగే కుమార్, సందీప్, సాయి, రఫి, గోపి, మధు, అరుణ్, తంపుల సుమన్, పసుల అంజి, అర్బన్ నాయకులు, రెహమాన్, సయ్యద్, రమేష్ రావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా డిజిపి పై కఠిన చర్యలు తీసుకోవాలి. బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** హర్యానా క్యాడర్లో సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ అధికారి పురన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన హర్యానా డీజీపీ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బహుజనసేన ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని బహుజన సేన కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురన్ కుమార్ తన సుదీర్ఘ సేవల ద్వారా హర్యానాలో ప్రశంసలు పొందిన అధికారి. పురణ్ కుమార్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అతనిపై కుల ఆహంకారంతో హర్యానా డిజిపి కక్ష సాధిస్తూ మానసికంగా హింసించాడు. ఇలాంటి పరిస్థితులలో పూరన్ కుమార్ తీవ్ర మనోవేదనకు గురి ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితికి చేరారు. అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే భారత దేశంలో కుల వ్యవస్థ వలన దళిత సామాజిక వర్గం ఎంత ఉన్నతమైన స్థానంలో ఉన్నప్పటికీ వివక్షతను ఎదుర్కోవాల్సి ఉంటదని ఎంతో ఆవేదన చెంది ఎన్నో పోరాటాలు చేసి భారత రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించినప్పటికీ, నేటికీ ఇలాంటి కుల వివక్షతో హత్యలు మరియు ఆత్మహత్యలు జరగడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని, ఇది కేవలం ఒక వ్యక్తిగత విషాదం మాత్రమే కాక,నేటికీ ఉన్నతమైన స్థానం నుండి కిందిస్థాయి వ్యవస్థ వరకు అడుగడుగున దళిత అధికారులు కులపరమైన వివక్షను ఎదుర్కొంటున్నారు అని అనడానికి ఈ సంఘటన నిదర్శనం అని అన్నారు. హర్యాన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి హర్యానా డిజిపి ని సస్పెండ్ చేయడంతో పాటు, విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బహుజనసేన కార్యకర్తలు జస్టిస్ ఫర్ పురన్ కుమార్ నినాదాలతో ఆందోళన చేపట్టారు.

# మణికొండలో జలపాతం







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 16 అక్టోబరు 2025**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం పారిశుధ్యం మెరుగు పరచడం, వ్యర్థాల నిర్వహణ, తడి పొడి చెత్తను వేరు చేయడం, ఆస్తుల మదింపు వంటి అంశాలతో పట్టణాభివృద్ధి లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక మొదలెట్టడం అధికాస్త బెడిసి కొట్టిన విషయం జగమెరిగిన సత్యం కాగా, ప్రజల మద్దతుతో సంపూర్ణంగా విజయ వంతమైన గుడ్ మార్నింగ్ మణికొండ 100 రోజుల పండుగ తదనంతరం మళ్ళీ ప్రజాభిప్రాయ సేకరణ మొదలెట్టిన భారత రాష్ట్ర సమితి మణికొండ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, లక్ష్మణ్ రావు అందే, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, ఆరిఫ్ మహమ్మద్, సుమనళిని, బాబు రావు, తిరుపతి తదితరులు గురువారం రోజున పైప్ లైన్ పరిసర ప్రాంతాలలో పాదయాత్ర చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రజా రంజక పాలన సాగించిన గత పాలకులు గండిపేట నుండి మిరాలం ట్యాంకు వరకు గురుత్వాకర్షణ శక్తితో మంచి నీటి సరఫరా కొరకు కాలువను (క్యాండుట్) కట్టడం సముచితం కాగా, ప్రస్తుత పరిపాలన సాగిస్తున్న పాలకులు అట్టి నీటి ప్రవాహానికి కనీసం చిన్నపాటి మరమ్మత్తులు చేయనందు వలన క్యాండుట్ కు లీకేజిలు ఏర్పడి రోడ్లపై ప్రవహిస్తున్నను సదరు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రంగా ఉన్నదని వాపోయారు. ఈ విషయమై జలమండలి అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినను స్పందించక పోవడం వారి ప్రత్యేకత. అసలు క్యాండుట్ కు ఇరువైపుల చెట్లు నాటి సుందరీకరణ చేయనందువలన చెత్తా చెదారం పేరుకొని దోమలకు నిలయమై పసివాళ్ళు, వయోజనులు అనారోగ్యం పాలవుతున్నారని ఆపై పెచ్చు జల ప్రవాహానికి బురదగా మారిన రహదారుల వెంట నడువడానికి ప్రజలు, వాహన దారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలియ జేసినారు. వీధి దీపాలు సక్రమముగా వెలుగక, ఉన్న కొన్నింటికి చెట్టు కొమ్మలు అడ్డు రాగా వీధి మొత్తం చీకటి మయంగా ఉంటుందని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. కావున సంబంధిత అధికారులు వారి వారి స్థాయిలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేస్తున్నాము.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 16 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన వావిలాల రమేష్ అనే 39 సంవత్సరాల వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుడు వృత్తిరీత్యా లారీ డ్రైవర్.అతిగా మధ్యానికి బానిసయ్యడు. ఇంట్లో వాళు ్ళ మానుకోమని చెప్పిన మద్యం అలవాటు మానలేదు.ఈనెల 14న మంచిర్యాల వెళ్లి మధ్యాహ్నం అతిగా మద్యం సేవించి వచ్చి మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో రేకుల కింది వాసనికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచేందాడు. మృతుని భార్య రజిని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెటిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

# మద్యం మత్తులో దంపతులపై యువకుల దాడి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అయిన, వీరప్ప, మరియు అతని భార్య వరలక్ష్మి, కంది మండలం నుంచి టేక్మాల్ కు వెళ్తుండగా, జాతీయ రహదారి 161, అల్మయిపేట్, సమీపంలోని దర్గా వద్ద, షాహిద్, జాఫర్, అనే ఇద్దరు యువకులు, మద్యం మత్తులో వారి ద్విచక్ర వాహనాన్ని, అజాగ్రత్తగా నడుపుతూ, వీరప్ప, దంపతుల వాహనాన్ని ఆపి, వారిపై అకారణంగా దాడి చేశారు, ఈ దాడిలో వీరప్ప మరియు అతని సతీమణి వరలక్ష్మి,తీవ్ర గాయాలపాలు అయ్యారు,అలాగే తీవ్ర గాయాల పాలైన, వీరప్ప, సతీమణి వరలక్ష్మి,పోలీసులకు ఫిర్యాదు చేయగా, జోగిపేట పోలీసులు,కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, దాడికి పాల్పడ్డ షాహిద్, మరియు జాఫర్, ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు, జోగిపేట, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాండు, మీడియాకు తెలిపారు....

# గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 :** మంచిర్యాలజిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు,గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల)గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు.కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్,ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట,చెన్నూరు, మందమర్రి,బెల్లంపల్లి (బాలికలు),బెల్లంపల్లి, కాసిపేట,కోటపల్లి, మంచిర్యాల,జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమగురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి,భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2,బీసీ 3,జనరల్ 3,మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని,7వ తరగతిలో బీ సి5 సీట్లు,8వ తరగతిలో ఎస్ సి 4,ఎస్టి1,బీసీ 10,జనరల్ 6, మైనారిటీ 5,9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి4,బీసీ4,జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో,ఎస్టి 3, జనరల్ 3,మైనారిటీ 2 సీట్లు,6వ తరగతిలో ఎస్ సి 9,ఎస్టి5, జనరల్ 1,మైనారిటీ 6 సీట్లు,7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8,జనరల్ 6, మైనారిటీ 8,9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ4,ఓసీ7,మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

# డిసిసి అధ్యక్షుడు రేసులో ఆ ఇద్దరు

## రాహుల్ గాంధీ మీనాక్షి నట్రాజన్ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాదయాత్ర చేసిన దాకురి శివశంకర్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం జోగిపేట గ్రామంలో, మాజీ సర్పంచ్ దాకురి జోగినాథ్, పార్టీకి ఎనలేని సేవలు చేశాడు, 70,ఏళ్లుగా ఒకే పార్టీలో ఉండి, తండ్రి గాలయ్య అడుగుజాడల్లో నడుచుకుంటూ, తమ కుమారులను కూడా అదే బాటలో నడిపిస్తున్నారు, జోగినాథ్ కుమారుడు ధకురి వెంకటేశం, ఎంపిటిసిగా ఐదు సంవత్సరాలు పదవి చేపట్టారు, జోగిపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత, జోగినాథ్ రెండవ కుమారుడు శివశంకర్ , కాంగ్రెస్ పార్టీ నుంచి 1, వార్డు కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టాడు, అలాగే తాతల కాలం నుండి ఒకే పార్టీలో ఉండి, మంచి గుర్తింపు తెచ్చుకున్న ఘనత దాకూరి వంశానిది , జోగిపేటకు, దామోదర్ రాజనర్సింహ, వస్తే జోగినాథ్ వాళ్ళ ఇంటికి వెళ్లి చాయ్ తాగే వరకు, ఎక్కడకి పోయేది లేదు, కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు, ఒకే పార్టీకి కట్టుదిట్టంగా వెన్నుముకల ఉండి, కాపాడుకున్నారు, మొన్న జరిగిన రాహుల్ గాంధీ జూడో యాత్రలో రాహుల్ గాంధీతో పాటు, దాకురి శివశంకర్, పాదయాత్ర చేశాడు, మీనాక్షి నటరాజన్ తో కూడా ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు, దాకూరి గాలయ్య కుటుంబం అంటే, దామోదర్ రాజనర్సిమ్మకు ఎనలేని ప్రేమని, ఇప్పటివరకు డాకురి గాలయ్య, కుటుంబంలో ఎంపీటీసీ, కౌన్సిలర్,తప్ప వేరే పెద్ద పదవులు ఇప్పటివరకు, వాళ్లు అనుభవించలేరు, ఇప్పుడైనా మంత్రి దామోదర్ ఆశీస్సులు వారి కుటుంబం పై ఉండాలని, కోరారు, డాకూరి వెంకటేశం, డాకూరి శివశంకర్,కి (డిసిసి) జిల్లా అధ్యక్ష పదవి, డాకూరి కుటుంబంలో ఎవరికో ఒకరికి ఇవ్వాలని, జోగిపేట ప్రజలు కోరుతున్నారు....

# జీవితం ఒక నది ప్రవాహం లాంటిది అది ఎప్పుడూ ముందుకే ప్రవహిస్తుంది

## వెనక్కి తిరిగి ప్రవహించే అలవాటు దానికి లేదు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :**అలాగే జీవితంలో నీవు కూడా నది ప్రవాహముల ముందుకు సాగిపో,తలవంచకు,వెనక్కి తిరిగి చూడకు,నీ గమ్యం ముందు ఉంది,నీ బలం నీలో ఉంది.నీ ప్రయాణం మొదలైంది ఇప్పుడు ఆపకూడదు,నిన్న మీ పరిస్థితి చూసి దూరమైనవారు,ఈ రోజు మీ స్థితి చూసి తిరిగి వస్తుంటే,ఆ రాక వెనుక నిస్వార్థత కాదు స్వార్థమే ఉంటుంది,అలాంటి వారిని మళ్ళీ జీవితంలోకి ఆహ్వానించవద్దు,ఒకనాడు మీరు విలువ లేకుండా కనిపించినప్పుడు వెళ్లిపోయినవారు, ఈ రోజు మీ వెలకట్టలేని వెలుగు చూసి మళ్లీ వస్తే,అది ఋణానుబంధం ముగిసిన క్షణం అనీ క్షమించండి కానీ, తిరిగి అవకాశం ఇవ్వకండి,ధైర్యంగా ముందుకెళ్లండి,నీతో ఎవరు లేకపోయినా, మీకు మీరు తోడు ఉన్నారన్న నమ్మకంతో జీవించండి,ఎందుకంటే జీవితంలో మీ స్థానం మీరు మాత్రమే నిర్మించుకుంటారు, ఇతరుల చేత కాదు,జీవితంలో మళ్లీ వెనక్కి వెళ్లకండి, ఆ బాధలను మళ్లీ మనసుతో తాకవద్దు,మీ ప్రయాణం, మీరు ఆరంభించిన దిశలోనే

## నవంబర్ 2న లండన్‌కు చంద్రబాబు

విజయవాడ, అక్టోబరు 16 ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల ఆయన లండన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు అధికారికంగా ధృవీకరించారు.నవంబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్‌కు బయల్దేరుతారు. ఈ పర్యటన మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆయన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని, ప్రభుత్వ విధానాలను, అందుబాటులో ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు.వచ్చే నెల విశాఖపట్నంలో జరగబోయే సీఐఐ పారిశ్రామిక సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో, సదస్సుకు ముందే కీలకమైన పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీకి ఆహ్వానించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. తన లండన్ పర్యటనలో భాగంగా అక్కడి పారిశ్రామిక దిగ్గజాలను విశాఖ సదస్సుకు ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఈ ముందస్తు పర్యటన సీఐఐ సదస్సు విజయవంతం కావడానికి, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 :** విద్యారంగ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డిలతో కలిసి సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో బాలికల మూత్రశాలలు, విద్యుత్,లైటింగ్, పెయింటింగ్, గదులకు అవసరమైన మరమ్మత్తులు, ఇతర అవసరమైన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నూతన మెనూ అమలు చేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని,ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 :** విద్య వ్యవస్థ అభివృద్ధి చర్యలలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించారు. పనుల నిర్వహణలో నాణ్యమైన సిమెంట్, ఇసుకను వినియోగించాలని, పనులలో నాణ్యత పాటించాలని తెలిపారు.తెలంగాణ సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల,సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన విద్యుత్, మూత్రశాలలు, భోజనశాల ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 16:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట్ లో సబ్ రిజిస్ట్రార్ మరియు వివాహాముల అధికారి కార్యాలయాన్ని కమీషనర్, ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ జనరల్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిలు కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ జాయింట్ ఐటి మధుసూదన్ రెడ్డి రిబ్బిన్ కట్ చేసి కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్ర్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట తహాసీల్దారు యాదగిరి రెడ్డి, జిల్లారిజిస్ట్రారర్ అధికారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ఇంటింటి ప్రచారంలో

## వికారాబాద్,డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 16( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: వికారాబాద్, బి ఆర్ ఎస్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మెతుకు ఆనంద్ జూబ్లీహిల్స్,నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి లిమాగంటి సునీత గోపీనాథ్,గారికి మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వెంగళ్‌రావు నగర్‌లిడివిజన పరిధిలో ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే లిదేవిరెడ్డి సుధీర్ రెడ్డిలిగారితో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నలి వెంగళ్‌రావు నగర్(జూబ్లీహిల్స్ఇంచార్జి, వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మరియు వికారాబాద్ నియోజకవర్గంలో ని ప్రతి కార్యక్రమంలో యాక్టివ్ పాల్గొంటున్న మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ మండల ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

# పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత కన్సల్టేషన్ శస్త్రచికిత్స

## 15 సంవత్సరాల లోపు పిల్లలకే అవకాశం

## ఈ నెల 16 నుండి 24వ తేదీ వరకు అందుబాటులో సేవా కార్యక్రమం

## వాసన్ ఐ కేర్ వైద్యులు ఎస్‌విఎం శివరాం, కిషన్ అజ్మీరా సృజన్ సీపా



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాబలం)**దీపావళి పండుగ సందర్భంగా మనం కాల్చే పటాకుల వల్ల కలిగే కంటి గాయాలకు వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితం కన్సల్టేషన్, శస్త్రచికిత్సలు నిర్వహించబడునని వైద్యులు ఎస్‌విఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా తెలిపారు. గురువారం సాయంత్రం ఖమ్మంలోని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 15 ఏండ్ల లోపు పిల్లలకే ఈ అవకాశముందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ఈ నెల 15 నుండి 24వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ సేవలు వాసన్ ఐ కేర్ అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రోగుల నుండి ఫార్మసీ, అనస్తీషియా, ఆప్టికల్ సేవలకి కేవలం ఖర్చు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగతా వైద్య సేవలన్నీ ఉచితమేనన్నారు. తమ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ, ఈహెచ్ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీపావళి సందర్భంగా కంటి గాయాలు నివారించడానికి పలు సూచనలు చేశారు. పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు (సేఫ్టీ గాగుల్స్) ధరించాలని, కనీసం 5-6 మీటర్ల దూరం పాటించాలని సూచించారు. పటాకులు వెలిగించే సమయంలో చేతిలో పట్టుకొని కాకుండా దీర్ఘ దూపదండతో (అగరబత్తి) వెలిగించాలని, పటాకులు తాకిన తరువాత చేతులు కడుక్కోకుండా కళ్లను తాకవద్దని సూచించారు. గాయం అయితే కళ్లను రుద్దవద్దు, కడగవద్దు, ఒత్తిడి చేయవద్దన్నారు. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోయినా తీయవద్దని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800 571 2222 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. భారతదేశంలో అగ్రగామిగా వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఆధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందంతో, ఉత్తమ కంటి చికిత్సలను అందిస్తోందన్నారు. సమాజానికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, నిరోధక సంరక్షణను ప్రోత్సహించడం, ప్రతి పండుగను సురక్షితంగా జరుపుకోవడాన్ని ప్రేరేపించడం తమ లక్ష్యమన్నారు. 'ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలని, గాయాలు కాదు... ప్రతి చిన్నారి కళ్లలో వెలుగులు మెరుస్తూ ఉండేలా పండుగ జరుపుకుందామని అభిలాష వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ బాల మణికంఠ, సిబ్బంది పాల్గొన్నారు

# అధిక వర్షంలో కూడ ఆద్య ఎన్ సి ఎస్ 1134 తో అధిక దిగుబడులు




**ఖమ్మం అక్టోబర్ 16 (ప్రజాబలం)**నూజివీడు సీడ్స్ వారి ఆద్య ఎన్ సి ఎస్ 1134 పత్తి రకం అధిక వర్షాల్లో కూడా రైతులకి అధిక దిగుబడి వస్తుందని కంపెనీ రీజినల్ మేనేజర్ వి రమణారెడ్డి చెప్పినారు.తిరుమలయ పాలెం మండలం,తిరుమలయపాలెం గ్రామంలో గల ఆద్య పత్తి పంటలో గురువారం రైతు క్షేత్ర స్థాయి ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందన్నారు తక్కువ పంట కాలం, మరియు గులాబీ రంగు పురుగు, రసం పీల్చు పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు తద్వారా రైతులకి క్రిమి సంహారక మందుల ఖర్చు తగ్గడం, మరియు పత్తి తీయుట సులభం కాబట్టి కూలీల ఖర్చులు తగ్గుతుందన్నారు . త్వరగా పంట చేతికి రావడం వలన రెండో పంటకు అనుకూలంగా ఉంటుందని, అలాగే అధిక సాంద్రత పద్ధతి సాగుకు అనువైన రకం అని అన్నారు, కాబట్టి రైతులు ఈ వంగడని ఎంచుకొని సాగు చేయాలని సూచించారు.అలాగే ఈ కార్యక్రమనికి వివిధ గ్రామాల్లో నుంచి రైతులు మరియు కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ కోకా శ్రీను, ఎన్ రవీంద్రనాథ్, డీలర్స్ సుధాకర్ రాఘవేంద్ర మరియు కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రసూల్,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# వివాహేతర బంధం కోసం... అలా చంపేశారు

మహబూబ్ నగర్, అక్టోబరు 15, పాలమూరు జిల్లాలో ఓ మాంత్రిక మరాఠీ పెద్ద మాయే చేయబోయాడు. బంగారం పోయిందని వచ్చిన ఓ దంపతుల పచ్చని సంసారంలో చిచ్చు పెట్టాడు. మాయమాటలు చెప్పి మహిళను లొంగ దీసుకొని.. ఆ తర్వాత అడ్డుగా ఉన్నాడని ఆమె భర్త అడ్డును తొలగించుకునేందుకు ఘాతుకానికి పాల్పడ్డాడు. మద్యం పేరుతో మర్డర్ స్కెచ్ వేసి.. యాక్సిడెంట్ కేసు గా చిత్రీకరించాడు. ఎక్కడో తేడా కొట్టి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మాంత్రిక మరాఠీ మర్డర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్ అయ్యింది.నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి శివారులో రోడ్డు ప్రమాద ఘటనలో వ్యక్తి మృతి మిస్టరీ వీడింది. జరిగింది రోడ్డు ప్రమాదం కాదని.. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని పోలీసుల విచారణలో తేలింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడుతో కలిసి భార్యే ఈ దారుణానికి స్కెచ్ వేసింది. ఇక చేసిన హత్య నుంచి తప్పించుకునేందుకు యాక్సిడెంట్ గా మార్చారు. నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన మైనగాని రాముకు పెద్దకొత్తపల్లి మండలం వెనచర్ల గ్రామానికి చెందిన మానసతో 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. గడచిన కొన్నాళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటూ ప్లంబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు మగ పిల్లలు, ఒక కూతురు సంతానం. పిల్లలను నాగర్ కర్నూల్ లోనే చదివించుకుంటూ సాఫీగా సాగుతున్న వీరి సంసారంలో భార్య వివాహేతర సంబంధం చిచ్చు పెట్టింది.సుమారు ఆరు నెలల క్రితం రాము నివాసంలో చోరి జరిగింది. ఇంట్లో ఉన్న బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. అయితే ఎవరు ఎత్తుకెళ్లారో తెలుసుకునేందుకు భర్త రాముతో కలిసి భార్య మానస నాగర్ కర్నూల్ మండలం పెద్దముదునూరు గ్రామంలోని మంత్రగాడు సురేష్ గౌడ్ ని సంప్రదించింది. అనంతరం ఇదే విషయంలో తరచూ మానస సురేష్ ను కలవడంతో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ముడిపడింది. ఈ విషయం భర్త రాముకు తెలియడంతో అనేక మార్లు గొడవలు జరిగాయి. ఈ క్రమంలో తమ వివాహేతర బంధానికి భర్త రాము అడ్డుగా ఉన్నాడని అంతమొందించాలని ప్లాన్ వేసుకున్నారు భార్య మానస, ప్రియుడు సురేష్.. ఇందుకోసం ప్రియుడు సురేష్ వద్ద పనిచేసే పాలేరు, అతని బావమరిది తో ఒక్కొక్కరికి రూ.2.80లక్షల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని సైతం రాము మరణాంతరం వచ్చే రైతు బీమా ద్వారా వచ్చే డబ్బులను ఇచ్చేందుకు మానస అంగీకారం తెలిపింది.

# నవంబర్ 16న కమ్మ సంఘం వనసమారాధన



**ఖమ్మం అక్టోబర్ 16 (ప్రజాబలం బ్యూరో)** కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 16న జరగబోయే కార్తీక మాస వనసమారాధన ఏర్పాట్లపై గురువారం స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేదిక అలంకరణ, అతిథుల స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు వినోదం భోజన ఏర్పాట్లు, పూజా విధులు వంటి అంశాలపై చర్చించి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేశారు సమావేశంలోఅనేకమంది ప్రముఖులు మాట్లాడారుసంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ కార్యదర్శి చావా రాము మాట్లాడుతూ నెల వనసమారాధన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయడానికి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వనసమారాధన ఐక్యత, సోదరభావానికి చిహ్నంగానిలుస్తుందని పేర్కొన్నారు ఈసారి వనసమారాధన ఖమ్మం నగరంలోని గొల్లగూడెం రోడ్‌లోని చెరుకూరి వారి తోటలో అత్యంత వైభవంగానిర్వహించనున్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకుల్ల నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా



విజయ్ బాబు డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ యం ఎల్ సి పొట్ల నాగేశ్వరరావు, మాజీ యం ఎల్ ఏ కొండబాల కోటేశ్వరరావు టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పాటు రాష్ట్ర సంఘం పెద్దలు, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు వారితో పాటు సంఘ పెద్దలు ప్రతినిధులు వ్యాపారవేత్తలు యువత, మహిళా విభాగ సభ్యులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరపనున్నారు. వనసమారాధన సందర్భంగా కమ్మ సమాజానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించడం, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం, యువతకు మార్గదర్శక ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం కూడా కార్యక్రమంలో భాగమని తెలిపారు. ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల కమ్మ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని, ఈ వనసమారాధన సమాజ ఐక్యతను మరింత బలపరచే వేదికగా నిలుస్తుందని చెప్పారు. "మన సమాజ అభివృద్ధి, బంధుత్వ బలం, కొత్త తరాల స్ఫూర్తి ఇవన్నీ ఒకే చోట కలిసే వేడుక ఇది అని సంఘ నాయకులు పేర్కొన్నారు వనసమారాధన విజయవంతం కావడానికి ప్రతి సభ్యుడు తన వంతు సహకారం అందించాలని సంఘ ప్రతినిధులు పిలుపునిచ్చారు సినీ ప్రముఖులు కూడా హాజరుకానున్నారు ఈసారి వనసమారాధనకు టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులు కూడా హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాల పట్ల కమ్మ సమాజం చూపిస్తున్న చైతన్యాన్ని అభినందించేందుకు వారు ప్రత్యేకంగా వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ కార్డు సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 :** రాష్ట్రంలో నూతన ఓటరు కార్డులు,ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదు నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతన ఓటర్ కార్డు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులు,తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 వయసు పైబడిన ఓటర్లను గుర్తించాలని,వారి వివరాలను తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు,బూత్ స్థాయి అధికారులను నియమించి వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని,వారికి నూతన ఓటరు కార్డులను అందించాలని తెలిపారు.ఫారం 6,7,8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నూతన ఓటర్ కార్డుల కొరకు నమోదు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తపాలా శాఖ ద్వారా ఓటరు కార్డుల పంపిణీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, పంపిణీ చేయబడిన వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.బూత్ స్థాయి అధికారులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ముందుకు వెళ్లొద్దు

హైదరాబాద్, అక్టోబరు 16 "మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారుకొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు.కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం






Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com